


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 05 అక్టోబరు 2021 సంపుటి : 03 సంచిక : 55 పేజీలు : 4 వెల : రూ


# 'దిశ' చట్టం ప్రగతిపై సీఎం సమీక్ష..



తాడేపల్లి: రాష్ట్రంలో శాంతి భద్రతలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం సమీక్ష చేపట్టారు. 'దిశ' అమలు, మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు సంబంధించి ప్రత్యేక కోర్టులు, రాష్ట్రంలో నేరాల నిరోధం?తీసుకుంటున్న చర్యలు, పోలీసు బలగాల బలోపేతం, మాదకద్రవ్యాల నిరోధం... తదితర అంశాలపై సీఎం జగన్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు..

రాష్ట్రంలో 'దిశ' అమలుపై సీఎం జగన్ సమీక్షించారు.

ఇప్పటివరకూ 74,13,562 'దిశ' యాప్‌ను డౌన్‌లోడ్స్ చేశారని వెల్లడించిన పోలీసు అధికారులు.

దిశ యాప్ ద్వారా 5,238 మందికి సహాయం.

దిశ యాప్ ద్వారా రిజిస్టర్ చేసిన ఎఫ్ఐఆర్‌లు 2021లో 684.

నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను మ్యాపింగ్ చేశామన్న పోలీసులు.

వచ్చిన ఫిర్యాదులపై పరిష్కారం ఎంతవరకూ వచ్చిందన్నదానిపై నిరంతరం మెసేజ్‌లు పంపిస్తున్నామన్న పోలీసులు.

దిశ పోలీస్‌స్టేషన్లు అన్నింటికీ కూడా ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ వచ్చిందన్న పోలీసు అధికారులు.

మహిళలపై నేరాలకు సంబంధించి 2017లో ఇన్వెస్టిగేషన్‌కు 189 రోజులు పడితే 2021లో కేవలం 42 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేస్తున్నామన్న పోలీసులు.

జీరో ఎఫ్ఐఆర్‌లను కూడా నమోదు చేస్తున్నామన్న పోలీసులు.

ఫోరెన్సిక్ సదుపాయాలను ప్రభుత్వం పెంచడం వల్ల కేసుల దర్యాప్తు, ఛార్జిషీటులో వేగం పెరిగిందన్న పోలీసులు.

గతంలో డీఎన్‌ఏ రిపోర్టుకోసం ఏడాదిపాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు 2రోజుల్లో నివేదిక వస్తుందన్న పోలీసులు.

ప్రతి మహిళ సెల్‌ఫోన్లో 'దిశ' యాప్

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ""దిశ' చాలా సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ఫోన్లో దిశ యాప్ ఉండాలి. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు 'దిశ'పై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ప్రతి మహిళా చేతిలో ఉండే ఫోన్లో 'దిశ'యాప్ డౌన్లోడ్ కావాలి. వలంటీర్లు, మహిళా పోలీసుల సహాయాన్ని తీసుకోవాలి. 'దిశ'యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలి. 'దిశ'యాప్ డౌన్లోడ్, వినియోగించే విధానంపై ప్రచారం నిర్వహించాలి" అని సూచించారు.'దిశ' బిల్లు ఆమోదం ఏ దశలో ఉందో అధికారులు సీఎం జగన్‌కి వివరాలు అందించారు. శాసనసభలో బిల్లును ఆమోదించి ఇన్ని రోజులైన తర్వాత కూడా పెండింగ్‌లో ఉండడం సరికాదని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు. వెంటనే దీనికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక కోర్టుల ఏర్పాటుపై సీఎం సమీక్ష సమీక్ష నిర్వహించారు. పోక్సో కేసుల విచారణకు ప్రస్తుతం 10 కోర్టులు ఆపరేషన్‌లో ఉన్నాయని.. డిసెంబర్ నాటికి మొత్తం 16 కోర్టులు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. మహిళలపై నేరాలకు సంబంధించిన 12 కోర్టులు ఆపరేషన్‌లో ఉన్నాయని.. కడపలో మరో కోర్టు అందుబాటులోకి వస్తుందని పోలీసులు తెలిపారు. ఈ కోర్టుల్లో గవర్నమెంటు ప్లీడర్లను పూర్తిస్థాయిలో ఉంచాలని సీఎం జగన్ ఆదేశించారు.ఎక్కడా ఖాళీలు



లేకుండా ప్రభుత్వ న్యాయవాదులను నియమించాలన్న సీఎం, దీనికోసం సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పనితీరుపైనా నిరంతరం సమీక్ష చేయాలన్న సీఎం, వారి పనితీరుపైనా కూడా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 'దిశ' ఒన్‌స్టాప్ సెంటర్ల పనితీరుపైనా, సచివాలయాలల్లో మహిళా పోలీసుల వ్యవస్థపైనా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ 2,652 కేసులను దిశ ఒన్‌స్టాప్ సెంటర్ల ద్వారా హేండిల్ చేశామని అధికారులు తెలిపారు. దేవాలయాల్లో భద్రతకోసం 51,053 సీసీ కెమెరాలు పెట్టించామన్నారు అధికారులు."అమ్మాయిలపై అఘాయిత్యాలను నివారించడమే కాదు, దురదృష్టకర ఘటనలు జరిగినప్పుడు అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. శరవేంగా బాధితులను ఆదుకోవాలి. వారికి ఇవ్వాల్సిన పరిహారాన్ని సత్వరమే అందించేలా చూడాలి. ఘటన జరిగిన నెలరోజుల్లోపు బాధిత కుటుంబాలకు అందజేయాలి. ఎక్కడైనా అలసత్వం జరిగితే వెంటనే నా కార్యాలయానికి సమాచారం ఇవ్వండి" అని సీఎం జగన్ సూచించారు."సైబర్ క్రైం నిరోధానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించండి. సమర్థత ఉన్న అధికారులను, సమర్థవంతమైన న్యాయవాదులను ఇందులో నియమించండి. ఏపీలో డ్రగ్స్ వ్యవహారం నిజం కాదని తెలిసికూడా ఇవే వార్తలను కొన్ని మీడియా సంస్థలు, వెబ్‌సైట్లు ప్రముఖంగా ప్రచారం చేస్తున్నాయి. ఇలాంటి అంశాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి" అన్నారు సీఎం జగన్. కేసుల సంఖ్యను పట్టించుకోవద్దు.. ఫిర్యాదు చేయడానికి బాధితులు ముందుకొచ్చే పరిస్థితుల కల్పనే ముఖ్యం అన్నారు సీఎం జగన్.

# బద్వేల్ ఉప ఎన్నికపై సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు: సజ్జల



వైఎస్సార్,కడప: బద్వేల్ ఉప ఎన్నికపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారని ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎన్నిక ప్రజాస్వామ్య వ్యవస్థలో పవిత్రమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమం ప్రజల వద్దకు తీసుకెళ్లాలని, ప్రతి ఎన్నిక విశ్వసనీయతను తెలిపే విధంగా ఉండాలని సూచించారు. విశ్వసనీయతతో కూడిన రాజకీయం చేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయమని స్పష్టం చేశారు. అందువల్లే తమ పార్టీ, ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూలత స్పష్టంగా కనిపిస్తోందన్నారు.నిబద్ధత, విశ్వసనీయతతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలే తమకు అధికారం అందించాయని సజ్జల పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చాక చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, వ్యవస్థలో మార్పులు అభివృద్ధి వైపు నడిపిస్తున్నాయని, ప్రజలకు నేరుగా సంక్షేమం అందిస్తున్నామని వెల్లడించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు వచ్చేవిధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్ని వర్గాలకు సమానంగా అన్ని విభాగాల్లో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వైద్యరంగంలో సమూల మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. తీవ్ర ఆర్థికభారం, కోవిడ్‌ను కూడా అధిగమించి ప్రభుత్వం పనిచేసిన తీరు జాతీయస్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని తెలిపారు.'ప్రతిపక్షాలు ఇబ్బందులు పెడుతున్నా పట్టించుకోకుండా అభివృద్ధి చేస్తున్నాం. సమాజంలో ప్రతి ఒక్కరికి జరిగిన ప్రయోజనం తెలియజెప్పే అవకాశం మనకు బద్వేలు ఉపఎన్నికల రూపంలో వచ్చింది. ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు చేసిన కార్యక్రమం గురించి వివరించాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బద్వేలు నియోజకవర్గ ప్రజలు అండగా ఉన్నారని నిరూపించాలి. పోటీలో ఎవరు వున్నా మన ప్రచారం, ఎన్నికల కార్యక్రమం సాగాలి. ఓటు ఎందుకు వేయాలి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎందుకు అండగా ఉండాలి అన్న విషయం ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి' అని సూచించారు.

# అభివృద్ధిలో అనుసంధానత పాత్ర కీలకం : వెంకయ్యనాయుడు

షిల్లాంగ్ : దేశాభివృద్ధిలో అనుసంధానత పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఈశాన్య భారతం వంటి ప్రాంతాల అభివృద్ధిలో మెరుగైన రహదారి వ్యవస్థ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందన్నారు. మారుమూల ప్రాంతాలను అనుసంధానం చేసే పని మరింత వేగవంతం కావలసి ఉందని ఆకాంక్షించారుఈశాన్య భారతదేశ పర్యటనలో ఉన్న వెంకయ్యనాయుడు సోమవారం ఉదయం షిల్లాంగ్ చేరుకున్నారు. షిల్లాంగ్‌లో ఆయన షిల్లాంగ్–డౌకీ మార్గం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం




అక్కడి రహదారి అనుసంధాన సంక్లిష్టతల గురించి వివరిస్తూ మాట్లాడారు. ఈశాన్య భారతంలోని కొండ ప్రాంతాలు, వర్షపు నేలలు రహదారి కార్యకలాపాలకు తరచూ ఆటంకం కలిగిస్తూ ఉంటాయని, ఈ నేపథ్యంలో రోడ్ల నిర్మాణంలో నూతన ఆవిష్కరణలు అవసరమని అభిప్రాయపడ్డారు. మేఘాలయ వంటి రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో యువత ముందుకు రావలసిన అవసరాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. మేఘాలయలో ఉద్యానవన సాగులో ప్రైమ్ హబ్ ద్వారా మేఘాలయ ప్రభుత్వం చొరవను అభినందించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఇది ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేఘాలయ గవర్నర్ సత్యపాల్ మాలిక్, ముఖ్యమంత్రి కాన్రాడ్ కే సంగ్మా, ఉప ముఖ్యమంత్రి పీ టిన్సాంగ్ తోపాటు మేఘాలయకు చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఆయన రాజ్‌భవన్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. ఉదయం గౌహతి నుంచి షిల్లాంగ్ బయలుదేరిన ఆయన.. మార్గమధ్యంలో ఉమియం సరస్సు కాస్సేపు నిలిచి ప్రకృతిని ఆస్వాదించారు. మరో ఆరు రోజుల పాటు వెంకయ్యనాయుడు ఈశాన్య భారతదేశం పర్యటనలో ఉంటారు.

## టీడీపీని లేకుండా చేయడమే పవన్, జగన్‌ల కుట్ర: హర్షకుమార్

తూ.గో. జిల్లా: మాజీ ఎంపీ హర్షకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కులం ప్రాధాన్యత లేదని చెప్పి.. ఇప్పుడు కులాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. సోమవారం రాజమండ్రిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్, సీఎం జగన్, బీజేపీలు బృహత్తర ప్రణాళికతో ముందుకు వెళుతున్నారన్నారు. టీడీపీ, కాంగ్రెస్‌లను పక్కన పెట్టేందుకు యత్నిస్తున్నారని, ప్రధాన ప్రతిపక్షంగా టీడీపీని లేకుండా చేయడమే పవన్, సీఎం జగన్‌ల కుట్రని హర్షకుమార్ వ్యాఖ్యానించారు.పవన్ కల్యాణ్ పర్యటనకు ఒప్పుకోమని చెప్పిన ప్రభుత్వమే హైప్ సృష్టిస్తోందని, జనసేన కార్యకర్తలకు ఆవేశం వచ్చిన తర్వాత ప్రభుత్వం పర్మిషన్ ఇస్తుందని హర్షకుమార్ ఆరోపించారు.

# త్వరలోనే ఏపీలో ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీని తీసుకొస్తాం: కన్నబాబు



అమరావతి: ఏపీలో త్వరలో ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీని తీసుకొస్తామని మంత్రి కన్నబాబు తెలిపారు. సేంద్రియ వ్యవసాయ విధానాన్ని మరింత విస్తృతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో స్పష్టమైన ప్రణాళికలు చేస్తున్నాం అన్నారు. ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓలు, అధికారులు, శాస్త్రవేత్తలతో మంత్రి కన్నబాబు సోమవారం అమరావతి ఏపీ ఐఐసీ బిల్డింగ్‌లో సమావేశం నిర్వహించారు. రైతులు, ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓల నుంచి సేంద్రియ వ్యవసాయపు అనుభవాలు, సలహాలను మంత్రి కన్నబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ.. "రైతులకు రెట్టింపు ఆదాయంతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ప్రజలకు చేరేలా సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారు. ఆర్బీకే కేంద్రంగా సేంద్రియ వ్యవసాయ విధానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీఎం ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయానికి సహాయంగా రెండు దశల్లో 5,000 కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం" అన్నారు. పొలంబడి ద్వారా వ్యవసాయ, ఉద్యాన వన వర్సిటీలు.. రైతులకు ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులను చైతన్య పరచాలి. ఉత్పత్తులు తగ్గకుండా రసాయనాలు, పురుగు మందులను తగ్గిస్తూ, క్రమేపి వాటి వినియోగాన్ని కనీస స్థాయికి తీసుకురావాలి. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ భావితరాలకు ఆరోగ్యకరమైన వ్యవసాయాన్ని అలవాటు చేయాలి" అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు, ఎఫ్‌పీఓలు, ఎన్‌జీఓలు సర్టిఫికేషన్, శిక్షణ, పనిముట్ల పంపిణీ, మార్కెటింగ్ సౌకర్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులపై విస్తృత ప్రచారం, రైతులకు కసాయాలు, ఘన జీవామృతం అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై సలహాలిచారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ ఉన్నతాధికారులు టి విజయ కుమార్, స్పెషల్ సీఎస్ పూనమ్ మాలకొండయ్య , అగ్రికల్చర్ కమిషనర్ అరుణ్ కుమార్ , హార్టికల్చర్ కమిషనర్ శ్రీధర్ , యూనివర్సిటీ వీసీ జానకిరామ్ , ఏపీ సీడ్స్ ఎండి శేఖర్ బాబు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర , సీడ్స్ సర్టిఫికేషన్ డైరెక్టర్ త్రివిక్రమ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బాటలోనే పట్టాలు ఇస్తాం: షర్మిల

హైదరాబాద్: పోడు భూములపై మాట ఇచ్చి కేసీఆర్ మరిచారని వైఎస్ షర్మిల అన్నారు. 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉందన్నారు. పట్టాలు ఉన్న భూములకు సైతం రైతు బందు ఇవ్వడం లేదని చెప్పారు. ఆదివాసీలు కేసీఆర్ కాలి కింద చెప్పుల్లా పడి ఉండాలా? ఆమె ప్రశ్నించారు. వైఎస్సార్‌టీపీ అధికారంలోకి రాగానే పోడు భూముల్లో అందరికీ పట్టాలు ఇస్తామన్నారు. ఎన్ని లక్షల ఎకరాలైనా అందరికీ పట్టాలు ఇస్తామని చెప్పారు. వైఎస్సార్ బాటలోనే పట్టాలు ఇస్తానని మాట ఇస్తున్నానని పేర్కొన్నారు. పోడు భూముల్లో సాగుకోసం అక్కడే కూర్చోవడానికి రెడీ అన్నారు. మహిళలని చూడకుండా కేసులు పెట్టీ జైల్లో పెడుతున్నారని ఆమె మండిపడ్డారు. జైళ్లలో పాచి పోయిన అన్నం పెట్టారని మండిపడ్డారు. గిరిజనుల దగ్గర కేసీఆర్ భూములు లాక్కుంటున్నారని పేర్కొన్నారు.



# ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు



అమరావతి: మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) ఎన్నికలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. మా ఎన్నికలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానీ, ఏపీ ప్రభుత్వానికి కానీ ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వం ఏ వ్యక్తిని కాని, ఏ వర్గాన్ని కానీ సమర్థించడం లేదన్నారు.. మరోవైపు మా ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలంటూ మంచు విష్ణు రెబెల్ స్టార్ కృష్ణం రాజును కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేస్తూ..తనకు కృష్ణం రాజు ఆశీస్సులు ఉన్నాయంటూ ట్వీట్ చేశారు. మరోవైపు పెద్దల ఆశీర్వాదం తనకొద్దని, మా ఎన్నికల్లో తన సత్తాపైనే గెలుస్తానని ప్రకాశ్‌రాజ్ కామెంట్స్ చేశారు. పెద్దలను ప్రశ్నించే సత్తా ఉన్నవాడే అధ్యక్షుడిగా గెలవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 05 అక్టోబరు 2021

## భారతీయులు ఎత్తు తగ్గుతున్నారు..

ఎత్తు గురించి చేసిన అధ్యయనంలో భారతీయుల సగటు ఎత్తు తగ్గుతోందని వెల్లడైంది. భారతీయుల సగటు ఎత్తు 2005-06 నుండి 2015-16 వరకు తగ్గింది. భారతదేశానికి భిన్నంగా, ఇతర దేశాలలో ప్రజలు ఎత్తు పెరుగుతుండటం విశేషం. సెంటర్ ఆఫ్ సోషల్ మెడిసిన్ అండ్ కమ్యూనిటీ హెల్త్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు) ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. దీని ప్రకారం, దేశంలో వయోజన మహిళలు.. పురుషుల సగటు ఎత్తు తగ్గింది. గిరిజన మహిళలతో పాటు, పేద వర్గాల నుండి మహిళల ఎత్తు కూడా గణనీయంగా తగ్గింది. ఈ అధ్యయనంలో, రాష్ట్రం, కులం, ఆదాయం, వయస్సు ఆధారంగా పురుషులు,మహిళల ఎత్తుకు సంబంధించి డేటా విడుదల చేశారు. 15-50 సంవత్సరాల వయస్సు గల పురుషుల సగటు ఎత్తులో తగ్గుదల ఉంది. 2005-06 అలాగే, 2015-16 మధ్య, 15 ? 25 సంవత్సరాల మధ్య వయస్సు గల భారతీయుల సగటు ఎత్తు 1.10 సెం.మీ తగ్గింది. అదే సమయంలో, 26 నుండి 50 సంవత్సరాల పురుషుల సగటు ఎత్తు కూడా 0.86 సెం.మీ తగ్గింది. 15-25 సంవత్సరాల భారతీయ మహిళల సగటు ఎత్తు కూడా తగ్గింది. ఈ వయస్సులో మహిళల సగటు ఎత్తు 2005-06 అదేవిధంగా 2015-16 మధ్య కాలంలో 0.12 సెం.మీ. తగ్గింది. 26-50 సంవత్సరాల వయస్సు గల మహిళల సగటు ఎత్తులో పెరుగుదల ఉంది. ఈ వయస్సు గల మహిళల సగటు ఎత్తు 0.13 సెం.మీ పెరిగింది. సర్వేలో, మహిళలు మరియు పురుషుల ఎత్తు కూడా వివిధ రాష్ట్రాల ఆధారంగా అధ్యయనం చేశారు. 2005-06 అదేవిధంగా , 2015-16 సమయంలో హర్యానా పురుషుల ఎత్తులో అత్యధిక క్షీణత నమోదైందని, మేఘాలయ పురుషుల ఎత్తు ఎక్కువగా పెరిగిందని డేటా చూపిస్తుంది. అదేవిధంగా, సిక్కిం మహిళల ఎత్తు ఎక్కువగా పెరిగింది, హర్యానా మహిళల ఎత్తు చాలా వరకు తగ్గింది. 26-50 ఏజ్ గ్రూపులో, కర్ణాటక నుండి వచ్చిన పురుషులకు ఎత్తులో గరిష్ట క్షీణత నమోదైంది. కర్ణాటకలో పురుషుల ఎత్తు 2.04 సెం.మీ. హర్యానా తర్వాత జార్ఖండ్ రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్ పురుషుల ఎత్తు 2 సెంటీమీటర్లు తగ్గింది. 2005-06 అలాగే, 2015-16 మధ్య, జొరాస్ట్రియనిజం పురుషుల ఎత్తులో అతిపెద్ద క్షీణత ఉందని మతం ఆధారంగా ఎత్తు గణాంకాలు చూపుతున్నాయి. రెండవ స్థానంలో జైనమత పురుషులు ఉన్నారు. అదేవిధంగా, బౌద్ధమతం, జైనమతంలోని మహిళలు తప్ప, అన్ని ఇతర మతాల మహిళల ఎత్తు కూడా తగ్గింది. అన్ని కులాల పురుషుల ఎత్తు తగ్గింది, ఎస్సీ మహిళల ఎత్తు పెరిగిందిఅధ్యయనంలో కులం ఆధారంగా ఎత్తు గణాంకాలు అన్ని కులాల పురుషుల ఎత్తులో క్షీణత ఉన్నట్లు చూపుతున్నాయి. అదే సమయంలో, ఎస్సీ కేటగిరీ మహిళల ఎత్తు పెరిగింది. 26-50 సంవత్సరాల మహిళలలో, ఎస్టీ కేటగిరీ మహిళలు మాత్రమే ఇతర అన్ని వర్గాల మహిళల ఎత్తులో క్షీణతను నమోదు చేశారు. 26-50 సంవత్సరాల ఎస్సీ కేటగిరీ మహిళల్లో అత్యధిక పెరుగుదల నమోదైంది. ప్రతి ఆర్థిక తరగతి పురుషుల ఎత్తు తగ్గింది, కానీ మహిళల ఎత్తు పెరిగిందిప్రతి ఆర్థిక తరగతి పురుషుల ఎత్తులో క్షీణత ఉంది. అదే సమయంలో, అత్యంత పేద మహిళలు మినహా, అన్ని ఆర్థిక తరగతుల మహిళల ఎత్తులో పెరుగుదల ఉంది. పాలుపంచుకున్న నిపుణులు చెబుతున్నదాని ప్రకారం.. ఒక వ్యక్తి ఎత్తు అతని మొత్తం జీవన నాణ్యతను సూచిస్తుంది. అంటే, ఒక వ్యక్తి ఎత్తు సాధారణంగా ఉంటే, తల్లి గర్భం నుండి 20-22 సంవత్సరాల వయస్సు వరకు అతనికి మంచి పోషకాహారం లభించిందని, అనారోగ్యంతో ఉన్నప్పుడు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు లభించాయని అలాగే, మెరుగైన పరిశుభ్రత వాతావరణంలో పెరిగాయని అర్థం. పారిశుధ్యం .. అంటే, ఒకరి ఎత్తు తక్కువగా ఉంటే, దాని కారణం కూడా జీవన ప్రమాణానికి సంబంధించినది కావచ్చు. పోషకాహారం, ఆదాయం, కులం, ప్రాంతం, ఆరోగ్యం, అనేక ఇతర అంశాలకు సంబంధించినది. పేదరికం కారణంగా, ప్రజలు తక్కువ పోషకాహారాన్ని పొందుతారు. అది వారి ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుంది. అంటే, ఒక వ్యక్తి ఎత్తు అతని శారీరక ఆరోగ్యం, జీవన ప్రమాణాన్ని ప్రతిబింబిస్తుంది. భారతీయుల ఎత్తు తగ్గుతుంటే, పోషకాహారం..ఆరోగ్య సంబంధిత పథకాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అర్థం. ఎత్తు కూడా ఉత్పాదకతతో నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. ఏ కారణం చేతనైనా చిన్నతనంలో పిల్లల ఎత్తులో 1% తగ్గుదల ఆర్థిక ఉత్పాదకతలో 1.4% నష్టానికి దారితీస్తుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ఈ అధ్యయనం ఎలా జరిగింది?జేఎన్ యూలోని సోషల్ మెడిసిన్ మరియు కమ్యూనిటీ హెల్త్‌కి సంబంధించిన ప్రొఫెసర్‌లు, పండితులు ఈ అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం 1998 నుండి 2015 వరకు నిర్వహించిన మూడు జాతీయ కుటుంబ మరియు ఆరోగ్య సర్వేల డేటాను విశ్లేషించింది. ఈ అధ్యయనంలో, 15-25, 26-50 సంవత్సరాల వయస్సు గల పురుషులు.. మహిళల డేటా వేర్వేరు ప్రమాణాలపై అధ్యయనం చేయబడింది. ఇది కాకుండా, నేషనల్ న్యూట్రిషనల్ మానిటరింగ్ బ్యూరో డేటా కూడా అధ్యయనం

# సమీర్ శర్మకు ఆర్థిక సవాళ్లు

విజయవాడ, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)వీడ్కోలు సభలో ఏం మాట్లాడతారు..? రిటైరయ్యే అధికారిని పొగడ్తల్లో ముంచెత్తుతారు. వచ్చే అధికారి నైపుణ్యాన్ని ప్రస్తావిస్తారు. కానీ.. ఆ వీడ్కోలు సభలో రాష్ట్రంలోని బర్నింగ్ టాపిక్కే చర్చకు వచ్చింది. రామేశ్వరం వెళ్లినా.. తప్పలేదన్నట్టుగా ఆ అంశంపై మాట్లాడేశారు. ఇదే ఇప్పుడు ఏపీ సచివాలయవర్గాల్లో చర్చగా మారింది. ఇంతకీ ఏంటా టాపిక్కు..?కొంతకాలంగా ఏపీ అనే మాట వినపడితే చాలు.. రాజకీయ, అధికార వర్గాల్లో ఆర్థిక కష్టాల గురించే ప్రధానంగా చర్చకు వస్తోంది. విషయం ఏదైనా.. ఇదో రెగ్యులర్ టాపిక్‌గా మారిపోయింది. చివరికి అధికారుల వీడ్కోలు సభల్లో రాష్ట్ర ఆర్థిక కష్టాలే ప్రస్తావనకు వస్తున్నాయి. సీఎస్‌గా పదవి విరమణ చేసిన ఆదిత్యనాథ్ దాస్‌కు వీడ్కోలు పలికేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు.. సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిత్యనాథ్ దాస్ చేసిన సేవలను.. ఆయనతో కలిసి పనిచేసినప్పటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు కొందరు. కానీ.. వీడ్కోలు సభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపైనా ఆసక్తికరమైన ప్రస్తావన వచ్చింది. ఆదిత్యనాథ్ దాస్ సేవలను గుర్తు చేసుకుంటూనే.. ఓ ఐఏఎస్ అధికారి చేసిన కామెంట్ ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పట్టేలా ఉందనే చర్చ జరుగుతోంది. వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆ సీనియర్ ఐఏఎస్.. సచివాలయంలో పరిస్థితులను వివరించారు. చిన్న చిన్న ఇబ్బందులను కూడా సీఎస్ పరిగణనలోకి తీసుకుని.. పరిష్కరించేవారని చెప్పారు. ఇటీవల సచివాలయంలోని చాలా మంది మంత్రులు.. ఉన్నతాధికారుల ఛాంబర్లలో ఏసీలు పనిచేయలేదని చెబుతూనే.. అక్కడితో ఆగకుండా దీనికి కారణం ఆర్థికశాఖే అని చిన్నపాటి సెటైర్ వేశారు. ఆ ఐఏఎస్ ఏదో అలా చెప్పారులే అని అంతా అనుకుంటున్న తరుణంలోనే.. ఆదిత్యనాథ్ దాస్ మరో బాణం విసిరారు. కొత్త సీఎస్ సమీర్ శర్మకు ఆర్థిక వనరుల సమీకరణే ప్రధాన సవాల్‌గా కుండబద్దలు కొట్టేశారు. మీకు సాయం చేయడానికి ఆర్థికశాఖ ఉన్నతాధికారి ఎస్ఎస్ రావత్ ఉన్నారని కొంత ధైర్యం చెప్పారు. ఈ రెండు అంశాలూ సాధారణ ప్రస్తావనల్లా అనిపిస్తోన్నప్పటికీ ప్రస్తుతం సచివాలయవర్గాల్లో పెద్దగా చర్చగా మారిపోయాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో.. ఇద్దరూ చక్కగా చెప్పేశారని చెవులు కొరుక్కుంటున్నారు. పైగా ఆదిత్యనాథ్ దాస్ .. సీనియర్ అధికారి రావత్ పేరును ప్రస్తావించడంపై చర్చ మరింత వేడెక్కుతోంది. వివిధ శాఖలకు చెందిన చాలామంది ఉన్నతాధికారులతోపాటు ఆర్థికశాఖ అధికారులు.. రావత్, మరో ఆఫీసర్ సత్యనారాయణల మీద గుర్రుగా ఉన్నారు. తాము పంపిన ఎన్నో ప్రతిపాదనలను తొక్కి పెట్టేస్తున్నారని.. చిన్న పనులు కూడా జరగ్గకుండా అడ్డుపడుతున్నారని అసహనంతో ఉన్నారట. ఇప్పుడు వీడ్కోలు సభే సరైన సమయం అనుకున్నారో ఏమో.. ఓ ఐఏఎస్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాజీ సీఎస్ ఏకంగా రావత్ పేరు ప్రస్తావించారు. దీంతో అసలు కార్యక్రమంపై చర్చ పక్కకుపోయింది. ఏపీ డబ్బుల కష్టాలే సచివాలయాల వర్గాల్లో బర్నింగ్ టాపిక్‌గా మారిపోయింది

# దగ్గుబాటిని పక్కన పెట్టేసినట్టేనా

ఒంగోలు, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ర్తను బట్టి భార్యలు రాజకీయాల్లోకి వచ్చిన పరిస్థితులు మనం చూశాం. కానీ, మారుతున్న ట్రెండులో రాజ కీయాలను కూడా భార్యలే మేనేజ్ చేస్తున్నారు. వారి కనుసన్నల్లోనే భరత్ లు నడవాల్సిన పరిస్థితి కనిపిస్తోం ది. ఈతరహా రాజకీయాలు ఇటీవల కాలంలో మనకు ఎక్కువగానే కనిపిస్తున్నాయి. తాజాగా.. ప్రకాశం జిల్లా పరుచూరు రాజకీయాల్లో కూడా భార్య హవా పెరిగిపోవడంతో భర్తకు ఇప్పుడు రాజకీయంగా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి వచ్చిందని అంటున్నారు పరిశీలకులు. విషయంలోకి వెళ్తే.. ఇక్కడ నుంచి వరుస విజయాలు సాధించిన ఎన్టీఆర్ పెద్దల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు.. టీడీపీ నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరిన దగ్గుబాటి వెంకటేశ్వరరావు 2004, 09 ఎన్నికల్లో పర్చూరు నుంచి రెండుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో ఆయన సతీమణి, ఎన్టీఆర్ కుమార్తె పురందేశ్వరి రంగంలోకి దిగారు 2004లో బాపట్ల ఎంపీగా? 2009లో విశాఖ నుంచి గెలిచి కేంద్రంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్‌ను తృణ ప్రాయంగా విడిచి పెట్టి బీజేపీలోకి చేరిపోయారు. ఈ క్రమంలోనే రాజంపేట నియోజకవర్గంనుంచి ఎంపీగా పోటీ చేశారు. అయితే, ఆ ప్రయత్నం ఫలించలేదు. అయినప్పటికీ.. ఆమె బీజేపీని విడిచి పెట్టలేదు. ఇదిలావుంటే, తాజా ఎన్నికల సమయానికి దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన కుమారుడు చెంచురామ్‌ను రాజకీయంగా వారసుడిగా ప్రకటించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే వైసీపీ తీర్థం పుచ్చుకుని పరుచూరు నుంచి పోటీకి సిద్ధమయ్యారు. అయితే, అప్పటికే అమెరికా పౌరసత్వం ఉండడంతో అది కేన్సిల్ కాకపోవడం చెంచురామ్ బదులుగా దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేయడం ఓడిపోవడం తెలిసిన విషయాలే. ఇక, ఆ తర్వాత జగన్ ఈ మొత్తం ఫ్యామిలీ పార్టీకి అండగా ఉంటుందని భావించారు. కానీ, దీనికి రివర్స్‌లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన భార్య కొంగు పట్టుకుని తిరగడం ప్రారంభించారు. బీజేపీ నుంచి వచ్చేది లేదని పురందేశ్వరి తెగేసి చెప్పడంతోపాటు.. జగన్ ప్రభుత్వంపై విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. ఢిల్లీలోని బీజేపీ పెద్దలు ఆడించినట్టు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఇక, నిన్న మొన్నటి వరకు తిట్టిపోసిన తన మరిది, టీడీపీ అధినేత చంద్రబాబును పరోక్షంగా వెనుకేసుకు రావడం కూడా ప్రారంభించారు. ఈ పరిణామాలను గమనించి కూడా తన సొంత పార్టీ, తనకు టికెట్ ఇచ్చిన పార్టీ అధినేతపై భార్య చేస్తున్న విమర్శలను ఖండించలేక పోయారు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. దీనిని నిశితంగా గమనించిన జగన్ తాజాగా దగ్గుబాటి వెంకటేశ్వరరావుకి చెక్ పెట్టారు. ఎన్నికలకు ముందు పార్టీ మారిన పురుచూరు వైసీపీ ఇంచార్జ్ రావి రామనాథం బాబును సైలెంట్‌గా పార్టీలోకి తీసుకున్నారు. ఈయనతో స్వయంగా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ ఇన్‌చార్జి సజ్జల రామకృష్ణారెడ్డి వంటివారు మాట్లాడి లైన్ క్లియర్ చేశారు. అంతేకాదు, త్వరలోనే ఈయనకు మళ్లీ నియోజకవర్గం పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. దగ్గుబాటి వెంకటేశ్వరరావుకి పరుచూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పగ్గాల నుంచి తప్పించేందుకు కూడా వైసీపీ సాకులు రెడీ చేసుకుంది. పార్టీ కేడర్‌కు అందుబాటులో ఉండడం లేదని? కార్యకర్తలు దగ్గుబాటి వెంకటేశ్వరరావు విషయంలో అసంతృప్తితో ఉంటున్నారన్న ఆరోపణలు వైసీపీ నుంచి రెడీగా ఉన్నాయట. ఇలా మొత్తంగా సతీమణి రాజకీయాలతో పతి తన రాజకీయ ప్రస్థానాన్ని తానే ప్రమాదంలోకి నెట్టుకున్నారని అంటున్నారు పరిశీలకులు.

# బద్వేలులో వైసీపీ ప్రచారం ముమ్మరం



కడప, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)బద్వేల్‌లో ప్రచారాన్ని ఉధృతం చేసింది అధికార వైసీపీ. ఇవాళ పార్టీ కార్యకర్తలు, నేతలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీ కార్యకర్తలు, నేతలకు బైపోల్ లో ఎలా ముందుకెళ్లాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. బద్వేల్‌లో ఓటింగ్ ఏకపక్షంగా ఉండాలని, వైసీపీకి అత్యధిక మెజార్టీ రావాలని కార్యకర్తలకు చెప్పారు సజ్జల. ఒకవేళ ఎవరైనా పోటీ పెడితే మాత్రం ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రయత్నించాలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి.. బద్వేల్ ఉప ఎన్నికలో డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషితో పనిచేయాలని సజ్జల సూచించారు. పేదల జీవితాలు మెరుగుపడాలని, పేదరికం నుంచి బయటపడాలని, రాష్ట్రంలోని పేద కుటుంబాలు బంగారు భవిష్యత్తులోకి వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని సజ్జల చెప్పుకొచ్చారు. కేవలం సంక్షేమమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా సీఎం జగన్ అడుగులు వేయిస్తున్నారని సజ్జల తెలిపారు. రాజకీయం అంటే ఎన్నికల సమయంలోనే ఆర్భాటాలు చేయడం గతంలో చూశాం.. కానీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మేనిఫెస్టోలోని హామీలనే కాకుండా.. మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. బద్వేల్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలో జరిగిన వైయస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అభ్యర్థి డాక్టర్ సుధ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆదిమూలపు సురేష్, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అక్టోబరు 5న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల, అక్టోబర్ 04, తిరుమల శ్రీవారికి అక్టోబరు 7 నుండి 15వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అక్టోబరు 5వ తేదీ మంగళవారం నాడు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. కోవిడ్ – 19 నిబంధనల మేరకు ఆలయంలో ఈ కార్యక్రమాన్ని ఏకాంతంగా నిర్వహించనున్నారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగు సార్లు ఈ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, శుద్ధి నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6.00 నుండి 11.00 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. అక్టోబరు 5న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుశ్రీవారి ఆలయంలో అక్టోబరు 5వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడినది. అక్టోబరు 4న బ్రేక్ దర్శనాలకు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. కావున విఐపిలు మరియు భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# చేపల రైతుల యాజమాన్యాలకు న్యాయమైన ధర ఇచ్చి ఆదుకోవాలి

నెల్లూరు చేపల రైతుల యాజమాన్యాలకు న్యాయమైన ధర ఇచ్చి ఆదుకోవాలని ఫ్రెష్ వాటర్ ఫిష్ ఫార్మర్స్ యునైటెడ్ అసోసియేషన్ ఆఫ్ నెల్లూరు డిస్ట్రిక్ట్ వారు వేడుకున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో వ్యయప్రయాసలకు లోనయి మంచినీటి రొయ్యల చేపల పెంపకం నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. గత 2 సంవత్సరాలుగా కరోనా వైరస్ నేపథ్యంలో వ్యాపారం లేక కుటుంబాల స్థితిగతులు ఆర్థికంగా చిన్నాభిన్నం అయినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలోని కృష్ణ , గోదావరి జిల్లాల చేపల పెంపకం యాజమాన్యాలు అనుసరిస్తున్న మార్కెట్ ధరలు అనుసరించి, నెల్లూరు జిల్లా మంచినీటి చేపల పంపకం యాజమాన్యాలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారులు అనుసరిస్తున్న కొనుగోలు విధానం ద్వారా తమ వ్యాపారాలు సజావుగా సాగడం లేదని, నష్టాల బాటలో తమ వ్యాపారాలు నడుస్తున్నాయని తమ ఆవేదన వ్యక్తపరిచారు. చాపల రైతులకు న్యాయమైన ధరలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్

**ఫ్రెష్ వాటర్ ఫిష్ ఫార్మర్స్ అసోసియేషన్**

అధ్యక్షులు రాపర్ల మల్లికార్జున ప్రసాద్ చౌదరి( బాబు నాయుడు), ఉపాధ్యక్షులు దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి వంకాయలపాటి మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో మొదటి ఘాట్ రోడ్డులో చిరుత పులి సంచారం

తిరుమల తిరుమలలో మొదటి ఘాట్ రోడ్డులో చిరుత పులి సంచారంకలకలం రేపింది. ఆదివారం అర్థరాత్రి మొదటి ఘాట్ రోడ్డులో వినాయక స్వామి ఆలయం వద్ద చిరుత సంచరించింది. భక్తులు సెల్ ఫోన్ లో చిరుత పులి దృశ్యాలను బంధించారు. వారి సమాచారంతో అప్రమత్తమయిన టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది సైరన్ మోగించి భక్తులకు హెచ్చరించారు. అటవీ శాఖ సిబ్బంది వచ్చి చిరుతను అటవీ ప్రాంతంలోని పంపించే ప్రయత్నం చేసారు.

# సీపీఎంతో కలిసి వైసీపీ పోటీ...?

విజయవాడ, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈసారి పొత్తులకు సిద్ధమవుతున్నారా? ఒంటరిగా పోటీ చేయరా? అంటే అవుననే అంటున్నాయి వైసీపీ వర్గాలు. జగన్ ఈసారి సీపీఎంను కలుపుకుని పోయే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. జగన్ కు ఒంటరిగా పోటీ చేసే శక్తి, సామర్థ్యం ఉన్నాయి. అయితే కొన్ని విషయాల్లో సీపీఎం మద్దతు అవసరంగా జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని సమస్యలు ఎన్నికల నాటికి పరిష్కారం కావని, అప్పుడు వామపక్ష పార్టీ మద్దతు అవసరమన్నది జగన్ ఆలోచన. జగన్ గత ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేశారు. అటు చంద్రబాబు కూడా ఒంటరిగానే బరిలోకి దిగారు. జగన్ 151 స్థానాలను సాధించి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. చంద్రబాబు ఇప్పుడు కూటమి వైపు చూస్తున్నారు. కుదిరితే జనసేన, బీజేపీతో కలసి పోటీ చేయాలన్నది చంద్రబాబు ఆలోచన. కుదరకపోతే కమ్యునిస్టులను కలుపుకుని పోదామనుకుంటున్నారు. కానీ జగన్ మాత్రం సీపీఎం వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కమ్యునిస్టులకు రాష్ట్రంలో పెద్దగా బలం లేదు. కానీ వారి మద్దతు కొన్ని నియోజకవర్గాలలో అవసరం అవుతుంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో, విశాఖ, విజయవాడ ప్రాంతాల్లో సీపీఎంకు కొంత పట్టుంది. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం డిసైడ్ అయింది. దీనిని జగన్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. ప్రధానిమోదీకి జగన్ రెండుసార్లు లేఖలు రాసినా అటు నుంచి రిప్లై లేదు. దీంతో విశాఖ వంటి ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ జరిగినా పార్టీ ఇబ్బంది కూడదని జగన్ ఆలోచన చేస్తున్నారంటున్నారు. తొలినుంచి వామపక్ష పార్టీలైన సీపీఐ, సీపీఎంలు ఆంధ్రప్రదేశ్ లో భిన్న వైఖరులు అవలంబిస్తున్నాయి. సీపీఐ చంద్రబాబుకు నేరుగా మద్దతు ఇస్తుంది. సీపీఎం మాత్రం అంశాల వారీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. వైసీపీ పట్ల సీపీఎం కొంత సానుకూలంగా తొలి నుంచి ఉంది. అందుకే జగన్ సీపీఎం ఒక్క పార్టీని కలుపుకుని వచ్చే ఎన్నికల వెళ్లాలన్న యోచనలో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 175 స్థానాల్లో సీపీఎంకు పది స్థానాలను ఇచ్చే అవకాశముంది. రాష్ట్ర విభజన తర్వాత శాసనసభలో సీపీఎం ప్రాతినిధ్యం లేకపోవడంతో వారు కూడా అంగీకరించే అవకాశాలే ఉన్నాయి.

# వలసలు కోసం ఎదురుచూపులు

విజయవాడ, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ బలపడాలనుకుంటోంది. ఇందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఒంటికాలి మీద లేస్తుంది. అయినా ఆ పార్టీలో చేరేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి నోటాకు మించి ఓట్లు రాలేదు. కేంద్రంలో అధికారంలోకి రావడంతో బీజేపీ రాష్ట్రంలోనూ బలపడాలనుకుంది. తెలుగుదేశం పార్టీని బలహీన పర్చి తాను బలోపేతం కావాలనుకుంది. అయితే తెలుగుదేశం పార్టీ ఓటమి పాలయి కష్టాల్లో ఉండటంతో ఆ పార్టీని వీడే వారి సంఖ్య తొలినాళ్లలో ఎక్కువగా ఉంది. టీడీపీ నేతలు సీఎం రమేష్, సుజనా చౌదరి, టీజీ వెంకటేష్ బీజేపీలో చేరిపోయారు. వారి తర్వాత వరదాపురం సూరి, ఆదినారాయణరెడ్డిలు బీజేపీలో చేరిపోయారు. అంతే అక్కడి తో బీజేపీలో చేరే నేతలు ఆగిపోయారు. వరసబెట్టి తమ పార్టీలోకి వలసలు ఉంటాయని చెప్పిన బీజేపీ నేతల మాటలు ఒట్టిదేనని తేలిపోయింది. నిజానికి జేసీ దివాకర్ రెడ్డి, రాయపాటి సాంబశివరావు లాంటి నేతలు కూడా బీజేపీ వైపు చూశారు. కన్నా లక్ష్మీనారాయణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో వలసల జోరు ఎక్కువగా ఉంది. టీడీపీని బలహీనపర్చాలన్న ఉద్దేశ్యంతో ఎక్కువగా ఆ పార్టీ నుంచే నేతలను చేర్చుకునేందుకే ప్రయత్నించారు. టీడీపీ నుంచి ఎక్కువగా వలసలుంటాయని బీజేపీ నేతలు చేసిన ప్రకటనలు కార్యరూపం దాల్చలేదు. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. ఎన్నికలు పూర్తయి 27 నెలలు గడవడం, ఏపీలో బీజేపీ బలపడుతుందన్న నమ్మకం లేకపోవడంతో ఆ పార్టీవైపు చూడటం లేదు. ఒకదశలో గంటా శ్రీనివాసరావు కూడా బీజేపీ వైపు చూస్తున్నారన్న ప్రచారం జరిగింది. ఆయనకూడా వెనక్కు తగ్గినట్లు తెలుస్తోంది. బీజేపీ, జనసేన పొత్తు ఉన్నప్పటికీ ఆ పార్టీలోకి వచ్చేందుకు ఎవరూ ఆసక్తికనబర్చకపోవడానికి సోము వీర్రాజు పార్టీ అధ్యక్షుడిగా నియామకం కూడా ఒక కారణంగా చెబుతున్నారు. మొత్తం మీద బీజేపీలో ఎటువంటి వలసలు లేక ఆ పార్టీ వెలవెలపోతుందనే చెప్పాలి.

# బద్వేలులో పోటీకి బీజేపీ సై

కడప, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)బఉప పోరు రసవత్తరంగా మారుతోంది. నిన్నటి వరకూ అన్ని పార్టీలు ఈ ఎన్నికల పోటీలో ఉంటాయని భావించిన వారికి.. ఊహించని ట్విస్ట్‌లు ఎదురవుతున్నాయి. బద్వేల్ ఉప ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నామని జనసేన అధినేత పవన్ చేసిన ఊహించని ప్రకటనతో రాజకీయాలు ఒక్కసారిగా మలుపు తిరిగాయి. ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ సైతం అదే నిర్ణయాన్ని తీసుకుంది. తాము కూడా బద్వేల్ బరి నుంచి తప్పుకుంటున్నట్లు తాజాగా ప్రకటించింది. సాంప్రదాయాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. జాతీయ పార్టీ అయిన బీజేపీ మాత్రం బద్వేల్ బరిలో ఉంటామని కరాఖండిగా తేల్చి చెబుతోంది. మిత్రపక్షమైన జనసేన పోటీ నుంచి తప్పుకున్నా.. తాము తగ్గేది లేదని తేల్చి చెబుతోంది. తాజాగా బద్వేల్ ఎన్నికల పోటీ నుంచి తప్పుకుంటున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో.. బీజేపీ అలర్ట్ అయ్యింది. పోటీకి జనసేన నై అన్నా.. బీజేపీ సై అంటోంది. ఇదే అంశంపై బీజేపీ ఏపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. బద్వేల్‌లో జనసేన అభ్యర్థిని పోటీ చేయమని తమ వైపు నుంచి కోరామన్నారు. అయితే, పార్టీలకు సిద్ధాంతాలు ఉంటాయని, వారి సిద్ధాంతం ప్రకారం బద్వేల్ ఉప పోరు నుంచి తప్పుకుంటున్నట్లు జనసేన ప్రకటించిందన్నారు. మిత్రపక్షమైన జనసేన నిర్ణయాన్ని తాము వ్యతిరేకించబోమన్న సోమువీర్రాజు.. బీజేపీ కూడా సిద్ధాంతం ప్రకారమే ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. బద్వేల్ బరిలో నిలుస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై జాతీయ అధినాయకత్వానికి సమాచారం అందించామన్నారు. అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. బీజేపీ, జనసేన ప్రజాక్షేత్రంలో కలిసి పని చేస్తామని సోము వీర్రాజు పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతం ప్రకారం కుటుంబ రాజకీయాల్ని వ్యతిరేకిస్తుందని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా కుటుంబ పాలన వ్యవస్థ విస్తరించిందని, ఏపీలో కూడా కుటుంబ పాలన సాగుతోందని పేర్కొన్నారు. దానికి వ్యతిరేకిస్తూనే బద్వేల్ ఎన్నికల పోటీలో నిలవాలని నిర్ణయించామన్నారు. ఇదే విషయాన్ని కేంద్రానికి నివేదించామన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతను ఉప ఎన్నికలో ఎత్తి చూపుతామని సోము వీర్రాజు పేర్కొన్నారు. బద్వేల్‌లో రెండు జాతీయ రహదారులకు కేంద్రం నిధులు కేటాయించిందన్నారు.

# చేనేత కార్మికులంటే మగ్గాలకే పరిమితమా

గుంటూరు, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ప్రభుత్వం చేనేత కార్మికులకు 'వైఎస్ఆర్ చేనేత భరోసా' కింద నెలకు రూ.2 వేల చొప్పున అందిస్తామనే పథకం మగ్గాలకే పరిమితమా? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద రంగంగా ఉన్న చేనేత నేడు సంక్షోభంలో కూరుకుపోయి కార్మికులు జీవనోపాధి కరువైంది. చేనేత రంగంలో పనిచేసే కార్మికులకు ఏడాది పొడవునా పని ఉండదు. వర్షాకాలంలో అధిక వర్షాలు కురిస్తే నెలల తరబడి పనుల్లేక పస్తులుండాలి. భారీవర్షాలకు మగ్గం గుంటలోకి నీరు చేరి నూలు తడిసి పాడయ్యే ప్రమాదమూ ఉంటుంది. నేచిన వస్త్రానికి సరైన ధర లేక పరిశ్రమ సంక్షోభంలో చిక్కుకోవడంతో కార్మికులు ఇతర రంగాల్లో పనిచేయాల్సిన దుస్థితి వచ్చింది. ఒకప్పుడు వేల సంఖ్యలో ఉన్న మగ్గాలు నేడు వందల సంఖ్యకు దిగజారాయి. ఐలవరం, అద్దేపల్లి, భట్టిప్రోలులో 3 వేల మగ్గాలకుపైగా పనిచేసేవి. కానీ నేడు పరిశ్రమ సంక్షోభం కారణంగా మొత్తం 500 మగ్గాలకు మించి పనిచేయడం లేదు. చేనేత కార్మికులు అధిక శాతం అనారోగ్యానికి గురవుతుంటారనే ఉద్దేశంతో ప్రభుత్వం 50 ఏళ్లకే చేనేత పెన్షన్ పొందే వెసులుబాటు కల్పించింది. దీంతో కార్మికులు 50 ఏళ్లు నిండిన వారు పెన్షన్లు పొందుతున్నారు. అయితే ప్రస్తుతం పెన్షన్ పొందే వారికి చేనేత భరోసా వర్తించదని, సంబంధిత శాఖాధికారుల ద్వారా తెలుస్తోంది. ఇదే జరిగితే 50 ఏళ్లలోపు వారు మగ్గంపై నేత నేసే కార్మికులు అతితక్కువ మంది ఉంటారు. గిట్టుబాటవ్వని చేనేత పరిశ్రమను విడనాడి అనేక మంది ఇతర రంగాల్లో పనిచేస్తుండగా ఏ పనీ చేయలేని ఆదినుండి నేత పనిపైనే ఆధారపడి జీవించే వారు మాత్రమే ఈ రంగంలో ఉన్నారు. అలాంటి తరుణంలో జగన్ సైతం తన పాదయాత్ర సందర్భంలో చేనేత కార్మికులకు నెలకు రూ.2 వేలు భృతిగా అందజేస్తానని ప్రకటించారు. అధికారం చేపట్టాక మగ్గంపై నేతనేసే కార్మికులకే చేనేత భరోసా అందజేయబడుతుందని ఆ మేరకు సంబంధిత అధికారులతో సర్వే చేయిస్తున్నారు. అయితే మగ్గంపై బట్టనేయడానికి ముందుగా నూలు అనేక దశలలో రూపుదిద్దుకుని మగ్గంపైకి వస్తేనే కార్మికుడు బట్టను నేయగలడు. దీనికిగాను ముందుగా ముడి నూలును డయింగ్ ద్వారా రంగులు అద్దబడి దానిని పడుగులు చేసి చిలపలుగా చుట్టి చిలపల నూలుపై రాట్నంపై వడికి కండెలుగా చుట్టి ఆ కండెలను మలతో సిద్ధం చేసి మగ్గంపైకి ఎక్కించబడిన దానితో కండెల ద్వారా వచ్చే దారాలతో కార్మికుడు బట్టలు తయారు చేస్తాడు. ఈ విధానంలో బట్ట మగ్గంపై రావడానికి 4-5 దశలలో కార్మికులు పనిచేయాల్సి ఉంటుంది. వీరందరినీ చేనేత కార్మికులుగానే పిలవబడతారు. వీరందరు చేసిన పనితోనే బట్ట తయారవుతుంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం మగ్గం నేసే వ్యక్తికే ఈ పథకం వర్తిస్తుందని ప్రకటిస్తే ఈ రంగంలో పనిచేసే మిగితా విడి భాగాల కార్మికుల పరిస్థితి ఏంటని వాపోతున్నారు. ముడి నూలు నుండి మగ్గంపై ఎక్కేసరికి ఉన్న పని విధానంలో అధిక శాతం మహిళా కార్మికులే పనిచేస్తుంటారు. చిలపల నూలు వలిచి, కండెలు చుట్టే వారికి రోజుకు రూ.40 నుంచి రూ.70 మించి ఆదాయం రాదు. అదే పడుగులు చేసే వారికి భార్యభర్తలిద్దరూ కలిసి పనిచేస్తే రోజుకు రూ.200 కూడా ఆదాయం లభించదు. అయినా ఈ రంగంలో పనిచేస్తూ మరోపని చేయడానికి చేతకాక దీనిపైనే ఆధారపడి అరకొర వేతనంతో జీవిస్తున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం చేనేత భరోసా పథకాన్ని మగ్గానికే కేటాయిస్తే మిగిలిన వారి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం మగ్గంతో పనిలేకుండా ప్రతి చేనేత కార్మికునికి వర్తించేలా ప్రవేశపెడితే చేనేత కార్మికులకు పథకం ప్రయోజనం కల్గిస్తుందని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం పెన్షన్‌తో లింకు కలిపితే భట్టిప్రోలు, ఐలవరం, అద్దేపల్లి గ్రామాల్లో 100 మంది కూడా అర్హత కల్గిన వారు ఉండరని కార్మికులు ఆందోళన వెలిబుచ్చు తున్నారు. గత ప్రభుత్వం వర్షాకాలంలో రెండు నెలల పాటు నెలకు రూ.2 వేలు చొప్పున భృతిని అందిస్తామని ప్రకటించగా ప్రస్తుత ముఖ్యమంత్రి రెండు నెలలు కాదు సంవత్సరం పాటు ప్రతి నెలా రూ.2 వేలు అందజేస్తానని చెప్పడంతో ఎంతో ఆశపడ్డామని, దానిని పెన్షన్ పొందే వారికి వర్తించదని ప్రకటిస్తే ఈ పథకం నిజమైన చేనేత కార్మికులకు ఏమాత్రం ఉపయోగపడదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా ఈ విషయం వెల్లడించకపోయినా అధికారుల ద్వారా వింటున్నామని అదే జరిగితే జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ నెరవేరినట్లు కాదని అంటున్నారు.

## గులాబీతో రైతులు కుదేలు

శ్రీకాకుళం, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలవ్వడంతో రైతు కుదేలయ్యాడు. గులాబ్ తుఫాను వల్ల శ్రీకాకుళం జిల్లాలో 12 మండలాలలో సృష్టించిన బీభత్సానికి మొక్కజొన్న రైతు కన్నీరుమున్నీరవుతున్నాడు. జిల్లాలో ఈసారి 50 వేల హెక్టార్లలో మొక్కజొన్న పంట వేశారు. ప్రతీసారి మొక్కజొన్న వల్ల లాభాలు గడిస్తున్న రైతన్నకు ఈ తుఫాను కారణంగా ఢీలా పడ్డాడు. ఎకరాకు 20 వేల నుండి 30 వేల వరకూ ఖర్చుపెడుతున్న రైతుకు చేతికి చిల్లిగవ్వ రాని విధంగా పంట నష్టం రావడంతో ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశగా ఎదురు చూస్తున్నాడు. జిల్లాలో 38 మండలాలకు గాను 26 మండలాల్లో మొక్కజొన్న వేశారు రైతులు. ఆమదాలవలస, రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడాం, సరు బుజ్జిలి, పొందూరు, శ్రీకాకుళం రూరల్, గార, పోలాకి, నరసన్నపేట, బూర్జ మండలాలలో మొక్కజొన్న నీట మునిగింది. ఏ ఒక్క అధికారి ఇప్పటి వరకూ రాలేదని, తమను పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. గులాబ్ తుఫాను వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎంత నష్టం అనేది చూడాల్సిన బాధ్యత ఉందని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా కనుక అధికారులు సకాలంలో స్పందించాలని

## కొత్త నినాదంతో జనసేనాని

విజయవాడ, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ నేతగా ఇంకా ఎదగలేదనే అనిపిస్తుంది. ఆయన కోపాన్ని అణుచుకోవాలని తన క్యాడర్ కు హితబోధ చేస్తూనే మరోవైపు ఆయన అధికార పార్టీపై విరుచుకు పడటం వింతగా ఉంది. రాజమండ్రి వచ్చిన పవన్ కల్యాణ్ అక్కడ రోడ్లపై ఉన్న గుంతలో ఒక తట్ట మట్టి వేశారు. ఆ తర్వాత తిట్లదండకం అందుకున్నారు. ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి నుంచి పేర్ని నాని వరకూ వదిలపెట్టకుండా తనదైన భాషలో తిట్లదండకం అందుకున్నారు. రాజమండ్రి సభలో పవన్ కల్యాణ్ కొత్త నినాదాన్ని అందుకున్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజికవర్గాలు కలసి వస్తే తప్ప ఈ రాష్ట్రం బాగుపడదన్నారు. ముందుకు వస్తే తప్ప రాజ్యాధికారం దక్కదన్నారు. కాపులంతా ఒక్కటై అందరూ మాట్లాడుకుని ఒక మాట మీద నిలబడాలన్నారు. కాపులే రాష్ట్రంలో పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. ఇతర కులాల వారికి అండగా నిలబడాలని పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. అవకాశం అందరం ఒక్కటై తెచ్చుకోవాలని కాపు సామాజికవర్గానికి పిలుపు నిచ్చారు. కమ్మ సామాజికవర్గానికి వ్యతిరేకం కాదని చెప్పడానికే తాను ఆరోజు టీడీపీకి మద్దతిచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. తనకు రెడ్లన్నా గౌరవం ఉందన్నారు. తనకు అన్ని కులాలు ఒక్కటేనని చెప్పారు. కాపులు అవసరమైతే తగ్గాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఒక మార్పునకు కాపులు నాందిపలకాలన్నారు. ఇది తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో ముడిపడి ఉందన్నారు. శ్రమదానం కార్యక్రమానికి వచ్చిన పవన్ కల్యాణ? ఈసారి కులాలన్నింటినీ ఓన్ చేసుకునే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా కాపులంతా ఏకమయ్యేలా ఆయన దాదాపు పది నిమిషాలు ప్రసంగించడం విశేషం. కాపు సామాజికవర్గమే రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగినప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని చెప్పారు. అందరూ కలిస్తేనే బలం అని ఆయన అనడం కాపులను ఏకం చేయడంకోసమే. మరి పవన్ కల్యాణ్ కాపులను ఏకం చేసే ప్రయత్నం రాజమండ్రి నుంచే మొదలు పెట్టారని చెప్పాలి. కులాలను రెచ్చగొట్టవద్దంటూనే కులాల ప్రస్తావన తెచ్చారు. పవన్ కల్యాణ మీరు వచ్చిన పనేంటి? చేసిన గోలేంటి?

## లారీ ఢీకొని..ఒకరుమృతి..మరొకరి పరిస్థితి విషమం

రాజమండ్రి అక్టోబరు 4, (న్యూస్ పల్స్) ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటన రాజమహేంద్రవరం జాతీయ రహదారి పై ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో రాత్రి 1.గంట సమయంలో ఈ ప్రమాదం జరిగింది. బైక్ పై వెళుతున్న ఇద్దరు యువకులను వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న యువకుడు త్రీవ్ర గాయాలతో ఘటనా స్థలం లోనే దుర్మరణం పాలయ్యాడు. మరో యువకుడు పరిస్తితి విషమం గా వుంది. అతడిని 108 లో ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు అత్యవసర వైద్యం అందిస్తున్నారు. బొమ్మూరు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను క్రమ బద్దీకరించారు.

## బైక్ ను తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

గుంటూరు అక్టోబరు 4, (న్యూస్ పల్స్) గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణ ప్రాంతంలోని పట్టాభిరామయ్య కాలనీలో శ్యాము అనే వ్యక్తి తన ఇంటి ముందు పార్క్ చేసిఉన్న బైకును ఈరోజు తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని వెల్లడించారు. సుమారు బైక్ విలువ 50 వేలు ఉంటుందని , ఆ బైక్ ఉంటేనే నేను విజయవాడ పనులకి వెళ్ళటానికి అవకాశం ఉంటుందని అలాంటిది నా బైకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారని , నేను జీవనాధారం కోల్పోయానని తెలిపాడు. ఏదదయం 6 గంటలకి పోలీసువారికి తెలియజేసినా 9 గంటలకు కూడా పోలీసు వారు ఎవరు రాలేదని.. ఇక్కడ రాత్రిపూట బైక్ లో పెట్రోల్ కూడా దొంగతనాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు పోలీసులకి తెలియజేసిన ఎలాంటి ఫలితం లేదని అన్నాడు.

## బాబాయ్- అబ్బాయ్ గేర్ మార్చారే

శ్రీకాకుళం, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)ఎన్నికల ముందు అంటే 2019 టైమ్ లో శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు కుటుంబంలో కలతలు మొదలయ్యాయని మీడియాలో వార్తలు వచ్చాయి. ఎందుకంటే దిగ్గజ నేత ఎర్రన్నాయుడు అసలైన రాజకీయ వారసుడు రామ్మోహననాయుడు మాత్రమేనని ఆయన అభిమానులు నాడు గట్టిగా సౌండ్ చేశారు. ఆయన రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని కూడా డిమాండ్ వచ్చింది. ఇక స్వయంగా ఎర్రన్నాయుడు సతీమణి కూడా రామ్మోహననాయుడు కి అసెంబ్లీ టికెట్ ఇవ్వమని అధినాయకుడు చంద్రబాబుని కోరినట్లుగా కూడా ప్రచారం జరిగింది. అయితే చంద్రబాబు మాత్రం అచ్చెన్నాయుడు తన పక్కన ఉండాలి అన్న ఉద్దేశ్యంతో ఆయన్ని టెక్కలి నుంచి పోటీ చేయించారు. శ్రీకాకుళం ఎంపీగా రామ్మోహననాయుడు ని దింపారు. ఇద్దరూ గెలిచారు, కానీ టీడీపీ ఓడింది. ఈ మధ్యలో అబ్బాయ్ ఫుల్ సైలెంట్ అయ్యారు, బాబాయ్ ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ అయినా కూడా కొన్ని రాజకీయ కారణాల వల్ల తగ్గి ఉంటున్నారు. తిరుపతి బై పోల్ తరువాత లీక్ అయిన ఒక వీడియో తరువాత అచ్చెన్నాయుడు మీద హై కమాండ్ అనుమానంతో ఉందని, దాంతో ఆయన ప్రాధాన్యత తగ్గించిందని కూడా చెప్పుకున్నారు. అచ్చెన్నాయుడు కూడా ఉంటే విశాఖ, లేకుంటే నిమ్మాడ అన్నట్లుగానే ఆ మధ్య దాకా కధ నడిపారు. అదే సమయంలో అబ్బాయ్, బాబాయ్ కూడా అంత సామరస్యంగా ఉన్నట్లుగా కనిపించలేదు. దీంతో క్యాడర్ కూడా నీరసంగా ఉండిపోయింది. అయితే ఈ మధ్యన ఏం జరిగిందో తెలియదు కానీ బాబాయ్ అబ్బాయ్ ఒక్కటిగా చేతులు కదిపారు. పెట్రో ధరల పెంపుతో సహా ఈ మధ్య జరిగిన ప్రతీ ఆందోళనలో ఇద్దరూ కలసి ముందుండి క్యాడర్ కి కొత్త జోష్ తీసుకుని వచ్చారు. అంతే కాదు ఆవేశంతో అచ్చెన్న, రామ్మోహననాయుడు జగన్ సర్కార్ మీద పేల్చిన సెటైర్లు కూడా తమ్ముళ్లకు ఎక్కడ లేని హుషార్ ని తీసుకువచ్చాయి. బస్తీ మే సవాల్, ఈసారి పదికి పది ఎమ్మెల్యే సీట్లు టీడీపీవే అంటున్నారు బాబాయ్, అబ్బాయ్. తాము తలచుకుంటే అది జరిగి తీరుతుందని కూడా చెబుతున్నారు. శ్రీకాకుళంలో మొత్తానికి మొత్తం సీట్లు ఊడ్చి మరీ చంద్రబాబుకు కానుకగా ఇస్తామని కూడా ఈ ఇద్దరు నేతలు చెబుతున్నారు. వైసీపీకి మళ్ళీ గెలిచే చాన్స్ ఇవ్వమని శపథం చేస్తున్నారు. ఉత్తరాంధ్రాలో టీడీపీకి కంచుకోటగా ఉన్న శ్రీకాకుళం జిల్లాలో పూర్వ వైభవం తీసుకువస్తామని కూడా రామ్మోహననాయుడు చెబుతున్నారు. మొత్తానికి బాబాయ్ అబ్బాయ్ గేర్ మార్చడంతో తమ్ముళ్ళతో పాటు అధినాయకత్వం కూడా సంతోషిస్తోంది. కింజరాపు ఫ్యామిలీ పట్టుపడితే టీడీపీకి గెలుపు బాటేనని కూడా అంటున్నారు. ఇంతకీ బాబాయ్, అబ్బాయ్ కలసి ముందుకు దూకడానికి కారణాలు ఉన్నాయట.

ఈ ఇద్దరు వేరుగా ఉంటే నష్టపోవడం ఖాయం. అంతే కాదు, జిల్లా టీడీపీలో కొత్త నాయకులు కొత్త రాజకీయం కూడా కనిపిస్తోంది. కింజరాపు ఫ్యామిలీ ఐక్యంగా ఉంటేనే తమ చేతులలో పార్టీ ఉంటుంది అన్నది కూడా వారు గ్రహించారు అంటున్నారు. ఇక బాబాయ్ ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా ఉంటున్నారు. ఆయన సారధ్యంలో శ్రీకాకుళంలో పార్టీ విజయం సాధించకపోతే మొత్తం కుటుంబానికే తలవంపులు అని ఎంపీ రామ్మోహననాయుడు భావిస్తున్నారుట. అలాగే అబ్బాయ్ కి ఎంతో ఫ్యూచర్ ఉందని, ఆయనను ముందుకు నడిపించాలని కూడా బాబాయ్ పెద్దగా అనుకోవడంతోనే ఈ ఇద్దరూ చేతులు కలిపారని అంటున్నారు. మొత్తానికి కింజరాపు ఫ్యామిలీ స్ట్రాంగ్ గా మారి ముందుకు వస్తే అది వైసీపీనే కాదు, జిల్లా టీడీపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంది అంటున్నారు. పార్టీలో ఈ ఫ్యామిలీ ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తున్న వారు కూడా తాజా పరిణామలను జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి మరి.

## వైసీపీ నేతల పై ఎమ్మెల్యే నల్లపురెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ఏ పని జరగాలన్నా లంచాలు లేనిదే వైసీపీ నేతలు పని చేయడం లేదు**

నెల్లూరు అక్టోబర్ 4కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో నల్లపరెడ్డి సొంత మండలంలో ఎంపీటీసీ స్థానాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కోట పంచాయతీలో ఏ పని జరగాలన్నా వైసీపీ నేతలు లంచాలు లేనిదే చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపెనింగ్ కార్యక్రమానికి పిలిస్తే డబ్బులు డిమాండ్ చేయమేంటని ప్రసన్న కుమార్ రెడ్డి మండిపడ్డారు. కొందరు వైసీపీ నేతల వల్ల తన కుటుంబ పరువు పోయిందని వాపోయారు. సొంత మనుషులు ఇతర పార్టీలోకి, ఇతర వర్గాలకి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు. కంచుకోటగా ఏర్పాటు చేసిన తన మండలం, తన ఊరిలో ఇలా తమ ఉనికిని కోల్పోవడం చూస్తే కన్నీళ్లొస్తున్నాయని నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## పార్టీలో 12 సంవత్సరాల శ్రమ ఫలితమే ఎంపీపీ పదవి

**వెంకటాచలం మండలం ఎంపీపీ మందా కవిత**

నెల్లూరు అక్టోబర్ 4గత 12 సంవత్సరాలుగా వైకాపా పార్టీలో తన భర్త మందకృష్ణ అందించిన సేవలకు గుర్తింపుగానే తనకు వెంకటాచలం మండల ఎంపీపీగా రాజకీయ అవకాశం లభించిందని ఎంపిపి మంద కవిత తెలిపారు. స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు మంద వెంకట శేషయ్యలతో పాటు వైకాపా కార్యకర్తగా తన భర్త మందకృష్ణ ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి కి ఎంపీపీ పదవిని కట్టబెట్టి రాజకీయ అవకాశం కల్పించిన వైకాపా నాయకులకు కార్యకర్తలకు మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి తన వంతు సేవలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా కసుమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కడివేటి శివ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకాని గోవర్ధన్ రెడ్డి తోనే సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని దళిత వర్గాలకు రాజుకి అవకాశం లభించిందని ఆయన సేవలను కొనియాడారు. కసుమూరు గ్రామ పంచాయితీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తన వంతు నిరంతరం రాజీలేని సేవలు సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజా అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేర్చేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రజలు తమ పై నమ్మకంతో అప్పగించిన పదవి బాధితులను నెరవేరుస్తూ పార్టీ బలోపేతానికి పాటు పడతామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనాపరమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ షేక్ బాబర్, వార్డు సభ్యులు విరుపూరు ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీయ విహంగాలు మృతి

నెల్లూరు నెల్లూరు జిల్లా లోని తడ మండలం కారిజాత గ్రామ చెరువు లో 29 విదేశీయ పక్షులు మృతి చెంది ఉండటం కలకలం రేపింది,చెరువులోని విషపూరిత చేపలను తినడం వల్లే చనిపోయిఉంటాయని అనుమానిస్తున్నారు వాయిస్ ఓవర్ - విదేశీయ పక్షులకు స్వర్గధామం గా పేరున్న పులికాట్ సరస్సులో ఆహారం వేటకు వచ్చే విదేశీయ విహంగాలు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల్లోని నీటి గుంటల్లో,చెరువుల్లో చేపలనుకూడా వేటాడి ఆహారంగా తింటుంటాయి, ఈ నేపథ్యం లోనే తడ మండలం కరిజాత గ్రామం లో చేపలను తిన్న పెలికాన్ పక్షులు 29 మృతి చెంది నీటిలో తేలుతుండటం గ్రామస్తులు గమనించి వన్యప్రాణి సంరక్షణ అధికారులకు సమాచారం అందించడం తో అధికారులు వాటిని పరిశీలించడం జరిగింది చెరువులోని నీరు కలుషితమై అందులోని చాపలు కూడా విషపూరితంగా మారడం వల్ల చేపలను తిన్న ఈ పక్షులు చనిపోయిఉంటాయని అనుమానిస్తున్నారు ,ఈ పక్షులు ఆసియా దేశాల నుండి ప్రతి ఏటా అక్టోబర్ నెలలో కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తుంటాయి, ఇలా వచ్చే పక్షులలో ప్రధానమైనవి ఈ పెలికాన్ పక్షులు ఈ 29 విదేశీయ విహంగాలలో పెలికాన్ పక్షులతో పాటు మరి కొన్ని ఇతర జాతి పక్షులు కూడా ఉన్నాయ్ సోమవారం ఈ పక్షులకు పోస్టుమార్టం చేయించడానికి ప్రత్యేక వెటర్నరీ డాక్టర్లను పిలిపిస్తున్నారు,ఏదిఏమైనా ఇంత బారి సంఖ్యలో ఇక్కడ విదేశీయ విహంగాలు చనిపోవడం ఇదే ప్రధమం అనిచెప్పాలి,

## విశాఖ భూములు తాకట్టు పై మాజీమంత్రి అయ్యన్న

విశాఖపట్నం విశాఖపట్నంలోని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టడం బాధాకరమని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల ఆస్థులు, తాకట్టు పెట్టడానికి వీళ్లకున్న అధికారం ఏంటి. ఇది ఒక తుగ్లక్ నిర్ణయమని విమర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న అన్ని పార్టీల నాయకులు ఈ తుగ్లక్ నిర్ణయాన్ని వ్యతిరేకించాలి. ఇప్పటికే ఏ2 విజయసాయి రెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నంలో విలువైన ఆస్తులను దోచుకుంటున్నారు. ప్రభుత్వ ఐటిఐ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజి, సర్క్యూట్ హౌస్, తహశీల్దార్ కార్యాలయం, గోపాలపట్నం రైతు బజార్, పోలీసు క్వాటర్స్ ఇలా 13 విలువైన ప్రజల ఆస్తులను 25 వేల కోట్లకు తాకట్టు పెట్టారు. కోర్టులో భూముల అమ్మకం కేసు పెండింగ్ ఉండగానే. ఈ మూర్ఖులు తాకట్టు పెట్టేసారు. మన మూడు జిల్లాల్లో ఉన్న అన్ని పార్టీల నాయకులు మీరు మీ గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పండి ఇది మంచి నిర్ణయమా...? కొంత మంది దొంగలు ఎక్కడెక్కడ నుండో వచ్చి మన ప్రాతంలో దోపిడీ చేస్తుంటే మనం చోద్యం ఊరుకోవాల్సిందేనా.. వాళ్ళు మరో 2 సంవత్సరాల తరువాత పోతారు, కానీ నష్టపోయేది మన ప్రాంత ప్రజలు. పార్టీలకు అతీతంగా మన ప్రాంత ఆస్తులను కాపాడుకోవలసిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందని అయన అన్నారు.

## ప్రతి ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి ..

**ఏపీజీబీ రీజినల్ మేనేజర్ కే శైలేంద్ర**

కడప అక్టోబర్ 04 కడపలో ప్రతి ఉద్యోగి కి పదవి విరమణ తప్పనిసరి అని, ఉద్యోగులసంక్షేమం కోసం వెంగళ రెడ్డి సేవలు కొనసాగించాలని గ్రామీణ బ్యాంకు ఏపీజీబీ రీజినల్ మేనేజర్ కే శైలేంద్ర, కర్ణాటక రాష్ట్ర ఈ ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలకంఠారెడ్డి లో పేర్కొన్నారు ఆదివారం స్థానిక ఐ ఎం ఏ హాల్లో జరిగిన ఏపీజీబీ వల్లూరు శాఖలో ఆఫీస్ అసిస్టెంట్ గా పని చేస్తూ సెప్టెంబర్ 30వ తేదీన పదవ విరమణ పొందిన వెంగళ రెడ్డి సన్మాన సభ ను నిర్వహించారు ఈ సందర్భంగాఎపిజిబి మేనేజర్ శైలేంద్ర కర్ణాటక రాష్ట్ర బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలకంఠారెడ్డి ఏపీజీబీ ఎంప్లాయిస్ న్యూస్ యూనియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్, ఏపీజీబీ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గోవిందు లో పి ఎం ఎస్ రాష్ట్ర బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఉమామహేశ్వర రావు లు మాట్లాడుతూ రాయలసీమ గ్రామీణ బ్యాంకు సిబ్బంది సహకార సంఘం అధ్యక్షులు ఈ నాగేంద్ర రెడ్డి లో మాట్లాడుతూ వెంగళ రెడ్డి 38 సంవత్సరాలుగా ఏపీజీబీ లో కార్యాలయంలో మంచి మన్ననలు పొంది విధి నిర్వహణలో మంచి మన్ననలు పొందాలని తెలిపారు అదే విధంగా 36 సంవత్సరాల కాలం పాటు లీడర్ గా ఉంటూ పిల్లల సంక్షేమం కోసంబు95 పాట పాడు ఎంత కృషి చేశారని కొనియాడారు పదవీ విరమణ పొందిన తర్వాత కూడా సభ్యుల సంక్షేమం కోసం ఆయన సేవలు అవసరమని ఆయన సంఘం కోసం పాటుపడాలని తెలిపారు పదవి విరమణ ప్రతి ఉద్యోగి తప్పనిసరని పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని వరాలు కోరారు.

## జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

**జర్నలిస్టుల నిరసన ప్రదర్శన...**

**కాకినాడ న్యూస్ రిపోర్టర్ పై అక్రమ కేసులకు నిరసన**

**ఆర్డీవోకు డీఎస్పీ కి వినతి పత్రం**

కాకినాడ అక్టోబర్ 04 తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం నియోజవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు సోమవారం రామచంద్రపురం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేసి ఆర్డీవో కుమారి సింధు సుబ్రహ్మణ్యం కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి విలేకరులపై మాట్లాడిన వ్యాఖ్యలను, పెట్టిన అక్రమ కేసును ఖండించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతూ ప్రజాసమస్యల పరిష్కారం నిమిత్తం రాత్రనక పగలనకా కష్టపడుతూ సమాచార సేకరణలో ప్రాణాలకు తెగించి కష్టపడుతున్న జర్నలిస్టులపై ఇటీవల కాలంలో రాజకీయ నాయకులు దాడులు పెరిగిపోయాయని వాటిని తక్షణమే అరికట్టి జర్నలిస్టులకు రక్షణ కల్పించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. తక్షణమే జర్నలిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆర్ డి ఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రామచంద్రపురం డీఎస్పీ బాలచంద్రారెడ్డి కివినతిపత్రం సమర్పించారు .

## బద్వేలులో కమలం ఒంటరి పోరు

కడప, అక్టోబరు 4, (న్యూస్ పల్స్)బద్వేల్ ఉప ఎన్నికపై టీడీపీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఉప ఎన్నికలో పోటీ చేయబోమని తేల్చి చెప్పింది. ఈ మేరకు టీడీపీ తరఫున ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం నాడు తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బద్వేల్ ఉప ఎన్నిక, ఏపీలో రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై సుధీర్ఘంగా చర్చించారు. అయితే, తొలుత బద్వేల్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దించాలని భావించిన టీడీపీ.. ఆ తరువాత వెనక్కి తగ్గింది. పోటీపై పార్టీ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో.. సుధీర్ఘంగా చర్చించారు. తుదకు బద్వేల్ బరి నుంచి తప్పుకోవాలని టీడీపీ నిర్ణయించింది. చనిపోయిన ప్రజా ప్రతినిధి కుటుంబం నుంచి అభ్యర్థి పోటీలో ఉంటే.. సాంప్రదాయం ప్రకారం పోటీ చేయకూడదని పొలిట్ బ్యూరో సమావేశంలో టీడీపీ నేతలు నిర్ణయించారు. పొలిబ్యూరో సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని సమావేశం అనంతరం టీడీపీ అధికారికంగా ప్రకటించింది. జనసేన పార్టీ కూడా బద్వేల్ ఉప ఎన్నిక బరినుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అనంతపురంలో జరిగిన జనసేన బహిరంగ సమావేశంలో ఈ నిర్ణయాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రకటించారు. చనిపోయిన ఎమ్మెల్యే గౌరవార్థం పోటీ నుంచి తప్పుకుంటున్నామని పవన్ స్పష్టం చేశారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి చెందిన వారికే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇదిలాఉంటే.. బద్వేల్ ఉపఎన్నికలో పోటీ చేసేందుకు బీజేపీ సై అంటోంది. మిత్రపక్షమైన జనసేన పోటీకి నై అనగా.. బీజేపీ మాత్రం సై అంటోంది. ఇందులో భాగంగా ఇవాళ కడప జిల్లా నేతలతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు భేటీ అయ్యారు. బద్వేల్‌లో బీజేపీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని, ఇదే విషయాన్ని జాతీయ నాయకత్వానికి తెలియజేశామని సోము వీర్రాజు తెలిపారు. స్థానికంగా ముగ్గురు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# స్పందన కార్యక్రమానికి అందిన వినతులను సత్వరమే పరిష్కరిస్తాము

### నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

నంద్యాల అక్టోబర్ 4 ( విభారె) స్పందన కార్యక్రమానికి 29 వినతులు అందినాయి అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం లో స్పందన కార్యక్రమము నిర్వహించారు ఈకార్యక్రమంలో నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి హరినాథరావు . లతో కలసి కోవిడ్ నిబంధనలు పాటించుచు వినతిదారుల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో కోవిడ్ నిబంధనలు పాటించుతూ వినతిదారుల నుండి వినతులు స్వీకరించినామని అన్నారు. వినతి దారులకు ముఖ్యంగా తెలియజేయడమేమనగా మీ పరిధిలోని సచివాలయం నందు మరియు మండల తహశీల్దార్ వారి కార్యాలయం నందు కూడా వినతులు స్వీకరించబడతాయి అని అన్నారు. అక్కడ పరిష్కారం దొరకనప్పుడు మాత్రమే డివిజన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం నకు రావాలన్నారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రములోనంద్యాల మండల కేంద్రం రంగరాజు వీధి నివాసి బేతం శెట్టి .భోగేశ్వర్లు అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీ నందు పోస్ట్ గ్రాడ్యూవెట్ చేస్తున్నాం మాకు జగన్ అన్న దీవెన కానుక అందలేదు దయతో ఇప్పించ గలరు అని అడిగారని తెలిపారు. .గోస్పాడు మండలం జూలపల్లి గ్రామం నివాసి తలారిమెరిగె చిన్న సుబ్బరాయుడు నాకు వస్తున్నటువంటి పింఛను ఆపివేశారు ఎందుకు నిలుపుదల చేశారు అన్ని గ్రామ వాలంటరీని అడుగగా నీ పేరు మీద మూడు ఎకరాల రెండు సెంట్లు భూమి కలదని అంటున్నాడని అన్నారు. వాస్తవానికి నా పేరు మీద ఒక ఎకరా 25 సెంట్లు మాత్రమే కలదు దయతో నాకు పింఛన్ ఇప్పించ గలరు. బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట్ల గ్రామనివాసి బెల్లం మహేష్ వికలాంగుడిని నాకు దివ్యాంగుల పెన్షన్ ఇప్పించగలరని కోరుచున్నాను వాలంటీర్ల దగ్గరికి వెళ్లగా వాలంటరీ మీ ఇంటి సర్వే ఐడి నమోదు కాలేదు నీకు పింఛన్ రాదు అంటున్నాడు దయతో నాకు పింఛన్ మంజూరు చేయగలరు. గడివేముల మండల కేంద్రంలోని ఆలకుంట పెద్ద సుబ్బన్న నాకు గడివేముల మండల సమీపంలోని కొర్ర పోలూరు గ్రామ పొలిమేరలో 365/ఈ సర్వే నెంబర్ లో మూడు ఎకరాల 31 సెంటు భూమి కలదు దీనికి సంబంధించిన రిజిస్టర్ పత్రాలు కూడా కలవు కానీ నా భూమిని ఆన్లైన్లో నమోదు చేయించి పాస్ పుస్తకాలు ఇప్పించగలరని కోరుతున్నారు. కొలిమిగుండ్ల మండల కేంద్రం నివాసి ఏం కృష్ణుడు మేము మాదిగ కులమునకు చెందిన నిరుపేదలము మాకు సాగు చేసుకొనుటకు మూడు ఎకరాల భూమిని ఇప్పించగలరని కోరుచున్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమానికి ఎక్కువ శాతం భూ తగాదాల గురించి. భూములను ఆన్లైన్లో నమోదు చేయించాలని. భూములను కొలతలు వేయించాలని. భూముల ఆక్రమించుకున్నారని అడంగల్ నందు భూముల వివరాలు నమోదు చేయాలని. పాణ్యం నుండి నెరవాడ వెళ్లే రహదారిలో కొంతమంది రైతులు రహదారిలో వెళ్లకుండా అడ్డుకుంటున్నారు .కుటుంబ తగాదాలను గురించి తదితర వినతులు అందినాయి అన్నారు. ఈరోజు కార్యక్రమానికి. 29 వినతులు అందాయని సబ్ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో . డివిజనల్ పంచాయతీ అధికారి కార్యాలయము సిబ్బంది. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శిశు సంక్షేమ శాఖ సి డి పి ఓ . హౌసింగ్ అధికారి ఆర్ రామసుబ్బన్న . సూపర్వైజర్ శ్వేతమ్మ . ఆర్డబ్ల్యూఎస్. బి నబిరసూల్ ఎస్ ఆర్ బి సి ఏఇ .జ్యోతి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైకాపా అభ్యర్థి డాక్టర్ సుధా కు లక్షకుపైగా గా ఓట్ల మెజార్టీ తేవాలి

### రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కడప అక్టోబరు 4, ( విభారె) ఉప ఎన్నికల బరిలో ఏ పార్టీ అభ్యర్థి పోటీ చేస్తున్న వైకాపా అభ్యర్థి సుధా కు లక్ష ఓట్లకు పైగా మెజార్టీ తీసుకు వచ్చే బాధ్యత పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం బద్వేల్ బైపాస్ రోడ్డులో జరిగిన వైకాపా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాల అన్ని విధాల ఆదుకున్నారని ఈ విషయాన్ని ప్రజలకు ఓటర్లకు వివరించి చెప్పవలసిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని అని తెలిపారు. ఉప ఎన్నికల్లో అభ్యర్థి విజయం తథ్యమన్నారు. ఇప్పుడు మెజారిటీ పైనే నాయకులు కార్యకర్తలు దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఇందుకోసం సైనికుల పనిచేయాలని ఆయన కోరారు స్థానిక ఎమ్మెల్యే దివంగత డాక్టర్ వెంకట సుబ్బయ్య సతీమణి డాక్టర్ సుధా వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని గతంలో డాక్టర్ వెంకట సుబ్బయ్య కు వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ రావాలని ఆయన కోరారు ప్రతి ఓటర్లు ను నాలుగైదు సార్లు కలవాలని మంత్రి కోరారు ఎన్నికల బరిలో ఏ పార్టీ అభ్యర్థి ఉన్నా తమ తమ పార్టీ అభ్యర్థి కి లక్షకుపైగా మెజార్టీ తీసుకురావాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు

# బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

తిరుమల అక్టోబర్ 4 ( విభారె) కలియుగ వైకుంఠమైన తిరుమల గిరులపై బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవ ఏర్పాట్లు సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. కోనేటి రాయుడి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది అత్యంత శోభాయమాణంగా సాగుతాయి. అయితే గత ఏడాది ప్రపంచదేశాలను వణికించిన కరోనా మహమ్మారి కట్టడి లో భాగంగా ఏకాంతంగా సాలకట్ల,నవరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించింది టీటీడీ.. ఈ ఏడాది కూడా ఏకాంతంగానే నిర్వహించేందుకు మొగ్గు చూపింది. శ్రీవారి ఆలయంలోని కల్యాణ వేదికలో బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా నిర్వహించనుంది టీటీడీ. కలియుగంలో భక్తులను రక్షించేందుకు సాక్షాత్తు శ్రీనివాసుడే వైకుంఠంను వదిలి భూలోకంలో ఏడుకొండల్లో కొలువైయున్న క్షేత్రం తిరుమల.. అందుకే ఈ క్షేత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది.. ఇంతంటి పుణ్యస్థలంలో స్వయంభుగా అవతరించిన న స్వామి శ్రీవేంకటేశ్వరుడు.. అందుకే శ్రీవారిని శ్రీనివాసుడుగా, తిరుమలేశుడుగా, ఆపదమొక్కులవాడుగా సప్తగిరీశుడుగా, గోవిందుడుగా ఇలా అనంతమైన పేర్లతో భక్తులు స్వామివారిని కోలుస్తారు.. అందుకే తిరుమలేశుని కోవెల నిత్య కళ్యాణం పచ్చ తోరణంగా ప్రసిద్ధి గాంచింది..ప్రతి రోజుకు దాదాపు 70 వేల మందికి పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని పునీతులు అవుతుంటారు.. సంవత్సరంలోని 365 రోజులు ఈ క్షేత్రంలో రద్దీ ఉంటూనే ఉంటుంది.. దేశ విదేశాలను నుండి కూడా భక్తులు శ్రీనివాసుడి సందర్శనార్ధం వేలాది కిలోమీటర్ల దూరం ప్రయాణించి వస్తుంటారు.. గంటల తరబడి క్యూలైన్లలో నిలుచుని అరవింద దళాక్షుడిని ఆర్తితీరా దర్శించుకుంటారు.. సాధారణ భక్తులే కాదు సంపన్నులు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ వేత్తల గోవింద నామస్మరణలతో ప్రతి నిత్యం మారు మ్రోగుతుంటుంది సప్తగిరులు.. ఇక్కడ కోలువైయున్న స్వామి వారిని చూసిన కనులే మళ్లీ మళ్లీ దర్శించుకుంటాయ్. స్వామి దివ్యమంగళ విగ్రహాన్ని ఎన్ని సార్లు దర్శించినా తనివితీరదు..ఏడాది పొడవునా దాదాపుగా 365 రోజులు ఇక్కడ ఉత్సవాలు జరుగుతాయ్.. ఏడాది పొడువునా ఏడుకొండలకు వాడికి ఎన్ని ఉత్సవాలు జరిగినా సంవత్సరానికి ఒక్కసారి జరిగే బ్రహ్మోత్సవాల ప్రత్యేకతే వేరు..ప్రతి ఏడాది తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే ఈ ఉత్సవాలను తిలకించాలని వివిధ వాహనాలపై ఊరేగే స్వామిని దర్శించాలని భక్త కోటీ ఉవ్విళ్లూరుతుంది.. స్వామికి బ్రహ్మ నిర్వహించిన ఉత్సవాలు కనుక బ్రహ్మత్సవాలనీ.. పురాణాలు చెబుతున్నాయ్. ఆశ్వయుజ మాసంలోని స్వామి వారి జన్మనక్షత్రం శ్రవణం పూర్తయ్యే విధంగా ప్రతి సంవత్సరం...ఈ ఉత్సవాలు ఘనంగా తిరుమల కొండలపై నిర్వహిస్తారు.. ప్రతి మూడ సంవత్సరాలకొకసారి వచ్చే అధిక మాసం సందర్భంగా రెండు బ్రహ్మత్సవాలు భాద్రపద మాసంలో(కన్యామాసం) ఒకటి.. దసర నవరాత్రుల్లో మరొక బ్రహ్మోత్సవం నిర్వరహించడం ఆనవాయితీగా వస్తోంది.. పురాణాలు,శాసనాల ఆధారంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు 6వ శతాబ్దంలో ప్రారంభమైనట్లు తెలుస్తోంది.. చక్రవర్తులు,మహరాజులు తమ విజయపరంపరలకు గుర్తుగా తిరుమలేశుని బ్రహ్మోత్సవాల పేరుతో వైభవంగా ఉత్సవాలను నిర్వహించేవారు.. నెలకొకటి చొప్పున ప్రతి ఏటా పన్నెండు బ్రహ్మోత్సవాలు కూడా జరిగేవని చరిత్ర చెబుతోంది.. క్రీ.శ.614లో పల్లవరాణి సమవాయ్( పేరిందేవి) మనవాళ పెరుమాళ్ అనే వెండి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని తిరుమల ఆలయానికి బహుకరించింది. పెరటాసి నెలలో (కన్యామాసం)జరిగే బ్రహ్మోత్సవాలకు ముందు ఈ వెండి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించేవారు.. ఆ తరువాత క్రీ.శ.1254 చైత్ర మాసంలో తెలుగు పల్లవరాజు విజయ గండ గోపాలదేవుడు,క్రీ.శ. 1328 ఆషాఢమాసంలో ఆడి తిరునాళ్ల పేరుతో త్రిభువన చక్రవర్తి తిరువేంకట యాదవ రాయలు,క్రీ.శ. 1429 ఆశ్వయుజ మాసంలో వీర ప్రతాపదేవరాయలు,క్రీ.శ.1446లో మాసి తిరునాళ్ల పేరుత హరిహరిరాయలు,క్రీ.శ.1530లో అచ్యుతరాయ బ్రహ్మోత్సవంగా అచ్యుతరాయలు...ఉత్సవాలు నిర్వహించేవారని చరిత్ర చెబుతోంది.

# ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం

నంద్యాల అక్టోబర్ 4 ( విభారె) కేంద్ర సహాయ హోమ్ మినిస్టర్ ను బర్తరఫ్ చేయాలని .రైతులను చంపిన బిజెపి గుండాలపై మర్డర్ (క్రిమినల్) కేసులు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని .సోమవారం నాడు సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందట ఆందోళన చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు సిపిఐ రైతు సంఘం నాయకులు సోమన్న శ్రీనివాసులు సిపిఐ ఎంఎల్ నాయకులు చౌడప్ప సిఐటియు నాయకులు బాల వెంకట్ డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ రైతు సంఘం నాయకులు సురేష్ లతోపాటు తదితరులు రైతులు నాయకులు పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ లో లక్మీపూర్ ఖేహేరీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై బీజేపీ గుండాల దాడి చేసి ముగ్గురు రైతులను చంపారని .మరోకరిని కాల్చి చంపారని . మరికొంతమందిని గాయపరిచారని తెలిపారు . బిజెపి గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు ఈ సంఘటనను తీవ్రంగా ఖండిశూన్నామని అన్నారు . ప్రజాస్వామ్య వాదులందరు ఖండించాలని కోరారు. సోమవారం నాడు నిరసనలు వ్యక్తం చేశారు. సమస్యలపై ఆందోళన చేస్తున్న రైతాంగపై దాడి చేయడం చాలా దుర్మార్గం చర్యని అన్నారు. ఈ దాడికి పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి అజయ్ మిశ్రా ను బర్తరఫ్ చేయాలని, దాడికి పాల్పడిన బిజెపి గుండాల పై మర్డర్ కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు.

### మహిళ హత్య కేసులో నిందితుడు ఆరెస్టు

ఒంగోలుఅక్టోబర్ 04 ( విభారె) మతిస్థిమితం లేని ఓ బిచ్చగత్తెను లైంగికంగా దాడిచేసి ఆపై గొంతునులిమి దారుణంగా హత్య చేసిన ఘటనలో ఓ వ్యక్తిని ప్రకాశంజిల్లా చీరాల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు పాల్పడిన ఆ వ్యక్తిని ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయం గెలాక్సీలో మందిరంలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాలికా గార్గ్ మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ అనే ఆటో డ్రైవర్ బిచ్చగత్తె మాయతో పరిచయం పెంచుకుని శారీరకంగా అనుభవించాలనే మనసులో దుష్టమైన ఆలోచన కలిగి కాలేషా వలి అలియాస్ వలికి చెందిన ఆటోలో చీరాల బస్టాండు సమీపంలో ఎక్కించుకుని వేటపాలెం మండలం అక్కాయపాలెంలోని అబ్దుల్ కలాం కాలనీకి తీసుకుని వెళ్లి ఆమెను అనుభవించే క్రమంలో ఆమె ప్రతిఘటించడంతో మాయ గొంతునులిమి చంపి అక్కడనుండి పరారయ్యాడు.

### రైతుల హత్యకు నిరసనగా రాస్తారోకో

బెల్లంపల్లి అక్టోబర్ 04 ( విభారె) బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి , జిల్లా అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్ సాగర్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాస్తారోకో ఉత్తరప్రదేశ్ లో జరిగిన రైతుల హత్యకు నిరసనగా రైతుల కుటుంబాలని పరామర్శించడానికి వెళ్తున్న ఏఐసిసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో. ప్రియాంక గాంధీ ని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రిని బర్తరఫ్ చేసి రైతుల ప్రాణాలు తీసిన కేంద్రమంత్రి కొడుకు ఆశీష్ మిశ్రాపై హత్యానేరం కేసు నమోదు చేయాలని బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు, రాస్తారోకో లో నియోజకవర్గ ఇంచార్జ్ చిలుముల శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, కౌన్సిలర్ గుజ్జ రవి, బెల్లంపల్లి కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లెంకల శ్రీనివాస్, ఎన్ఎస్,యూ ఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్ రాజు, బెల్లంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. మహేందర్, నాయకులు రాయ లింగు రేగుంట, తొంగల మల్లేష్, కొండబత్తిని రామ్మోహన్, అచ్చ శివ,చాంద్ పాషా, గౌస్, దాసరి రాయ లింగు, మొండి, శ్రావణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్నేహితుల మధ్యే ఈసారి సంక్రాంతి ఫైట్..!







కరోనా కారణంగా రెండేళ్లుగా బాక్సాఫీస్ కు దూరంగా ఉన్న స్టార్ హీరోలందరూ ఇప్పుడు కావాల్సినంత వినోదాన్ని అందించడానికి రెడీ అవుతున్నారు. దేశవ్యాప్తంగా ఇప్పుడు థియేటర్ మార్కెట్ ఆశాజనకంగా ఉండటంతో వరుసపెట్టి సినిమాల విడుదల తేదీలను ప్రకటిస్తున్నారు. దీంతో స్టార్ హీరోల మధ్య క్లాష్ అనివార్యం అయింది. ఇప్పటికే సంక్రాంతి బరిలో దిగుతున్నట్లు మహేష్ బాబు - ప్రభాస్ - పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇప్పుడు కొత్తగా దర్శకధీరుడు రాజమౌళి.. ఎన్టీఆర్ - రామ్ చరణ్ లతో కలసి పండక్కి ఓ వారం ముందు రావాలని నిర్ణయించుకున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'రాధే శ్యామ్' చిత్రాన్ని 2022 జనవరి 14న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని జనవరి 7న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దర్శకనిర్మాతలు అనౌన్స్ చేశారు. దీంతో ఇప్పుడు సంక్రాంతి బరిలో ఏయే సినిమాలు ఉంటాయనేది చెప్పలేని పరిస్థితి వచ్చింది. 'సర్కారు వారి పాట' 'భీమ్లా నాయక్' చిత్రాలు చెప్పిన సమయానికి వస్తాయా రావా అనేది పక్కన పెడితే.. ఈసారి సంక్రాంతి వార్ లో రెండు పాన్ ఇండియా చిత్రాలు ఖీఖీఖీ - రాధే శ్యామ్ పోటీ పడనున్నాయనే విషయం స్పష్టం అయింది.'ఆర్ ఆర్ ఆర్' చిత్రాన్ని ఫిక్షనల్ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రాజమౌళి తీర్చిదిద్దుతున్నారు. డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై దానయ్య సుమారు 450 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మరోవైపు 'రాధే కృష్ణ కుమార్ దర్శకత్వంలో వింటేజ్ లవ్ డ్రామాగా 'రాధే శ్యామ్' సినిమా రూపొందుతోంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్ మీద డార్లింగ్ స్నేహితులు వంశీ కృష్ణ - ప్రమోద్ ఉప్పలపాటి ఈ మూవీని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. చాలా గ్యాప్ తర్వాత ప్రభాస్ చేస్తున్న ప్రేమ కథ కావడంతో అందరూ ఈ సినిమా కోసం ఆసక్తిగా వేచి చూస్తున్నారు.'ఆర్.ఆర్.ఆర్' 'రాధే శ్యామ్' రెండూ కూడా కూడా తెలుగుతో పాటుగా తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో విడుదల కానున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. 'రాధే శ్యామ్' నిర్మాతలైన వంశీ-ప్రమోద్ లు.. ఖీఖీఖీ హీరోల్లో ఒకరైన రామ్ చరణ్ కి మంచి సన్నిహితులు. అలానే 'బాహుబలి' వంటి వెండితెర అద్భుతాన్ని సృష్టించిన డైరెక్టర్ రాజమౌళి - ప్రభాష్ మధ్య సాన్నిహిత్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే రియల్ లైఫ్ లోనూ స్నేహితులైన వీరందరూ ఇప్పుడు సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద ఫైట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.'రాధే శ్యామ్' డేట్ ని ఎప్పుడో లాక్ చేసి పెట్టగా.. 'ఆర్ ఆర్ ఆర్' తేదీని లేటెస్టుగా అనౌన్స్ చేశారు. ఇద్దరిలో ఎవరో ఒకరు వెనక్కి తగ్గుతారని ఈ మధ్య అనుకున్నారు. కానీ ఇప్పటికే చాలా ఆలస్యం అవడం.. పాన్ ఇండియా సినిమాలు అవడం.. మిగతా మంచి డేట్స్ అన్నీ బాలీవుడ్ సినిమాలు బ్లాక్ చేసి పెట్టుకోవడంతో చేసేదేమీ లేక వారం గ్యాప్ తో రావాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఖీఖీఖీ ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిపోయింది.

# 'గాడ్ ఫాదర్' విషయంలో పూరి జోక్యం?

చిరంజీవి ఇప్పుడు వరుసగా భారీ సినిమాలను సెట్ చేసుకున్నారు. ఒక సినిమా తరువాత ఒకటిగా ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కనున్నాయి. అందుకు కావలసిన కసరత్తులు .. సన్నాహాలు ఒక రేంజ్ లో జరుగుతున్నాయి. కొరటాల దర్శకత్వంలో 'ఆచార్య' సినిమాను పూర్తిచేసిన చిరంజీవి పెద్దగా గ్యాప్ లేకుండా 'గాడ్ ఫాదర్' సినిమా కోసం సెట్స్ పైకి వెళ్లారు. మలయాళంలో భారీ విజయాన్ని సాధించిన 'లూసిఫర్' కి ఇది రీమేక్. ఈ కథను .. పాత్రను చిరంజీవి ఎంతగానో ఇష్టపడటం




వలన ఈ ప్రాజెక్టు కార్యరూపాన్ని ధరించింది. ఇటీవలే ఈ సినిమా ఫస్టు షెడ్యూల్ షూటింగును మొదలు పెట్టింది. ఈ సినిమాకి తమిళ దర్శకుడు మోహన్ రాజాను తీసుకున్నారు. తెలుగు నేటివిటీకి తగిన మార్పులు చేసి రంగంలోకి దిగారు. అయితే స్క్రిప్ట్ కి సంబంధించిన ఈ మార్పులలో పూరి హ్యాండ్ కూడా ఉందనే టాక్ తాజాగా వినిపిస్తోంది. 'లూసిఫర్' కథ .. ఆ సినిమాలో మోహన్ లాల్ పాత్రను డిజైన్ చేసిన తీరు పూరికి బాగా నచ్చాయట. ఆ విషయాన్నే ఒక సందర్భంలో చిరంజీవితో చెప్పాడట. అంతేకాకుండా ఆ కథలో చిరంజీవిని ఎలా చూపిస్తే బావుంటుందనే అభిప్రాయాలను వ్యక్తం చేశాడు. చిరంజీవికి గల క్రేజ్ కి తగినట్టుగా కొన్ని సీన్స్ ను తెరపై ఎలా ఆవిష్కరిస్తే బాగుంటుందనేది కూడా చెప్పాడు. అప్పటికే 'గాడ్ ఫాదర్' స్క్రిప్ట్ కి సంబంధించిన వర్క్ చాలావరకూ పూర్తయింది. అయినా పూరి ఇచ్చిన సలహాలు .. సూచనలు తనకి నచ్చడంతో చిరంజీవి అలాగే మార్పులు చేయించారని అంటున్నారు. అలా 'గాడ్ ఫాదర్' సినిమాలో పూరి జోక్యం ఉందని చెప్పుకుంటున్నారు. సాధారణంగా చిరంజీవి ఒక సినిమా చేయాలనుకుంటే కథ విషయంలో చివరివరకూ బెటర్మెంట్ ఉండేలా చూసుకుంటారు. ఇప్పటికీ ఆయన కొన్ని కథలపై పరుచూరి బ్రదర్స్ సలహాలు .. సూచనలు తీసుకుంటూ ఉంటారు. కథ మంచిగా రావడం కోసం అనుభవం ఉన్నవారు చెప్పిన విషయాలను తప్పకుండా ఆయన పరిగణనలోకి తీసుకుంటారు. నిజానికి చిరంజీవి 150వ సినిమాను పూరి చేయవలసింది. 'ఆటో జానీ' టైటిల్ తో ఒక మాస్ కథను ఆయన అప్పట్లో చిరంజీవికి వినిపించారు. ఫస్టాఫ్ ను మించిన ఇంట్రెస్ట్ సెకండాఫ్ లో కలగకపోవడం అనే కారణంగా చిరంజీవి ఆ సినిమా చేయలేకపోయారు. అయితే ఎప్పటికైనా తాను చిరంజీవితో ఒక సినిమా చేసి తీరుతానని పూరి అన్నాడు. అలాంటి అవకాశం కోసం .. ఆయన నుంచి పిలుపు కోసం పూరి ఎదురు చూస్తున్నాడు. అయితే చిరంజీవి ఇటీవల బాబీ .. మెహర్ రమేశ్ వంటివారికి అవకాశాలు ఇచ్చారు. హరీశ్ శంకర్ కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తన వైపు నుంచి ఆయనను ఒప్పించేందుకు పూరి ప్రయత్నాలు చేస్తున్నాడని అంటున్నారు. పైగా గతంలో మాదిరిగా ఒక సినిమాను సాధ్యమైనంత త్వరగా తీసేయాలనే హడావుడిని పూరి ఇప్పుడు చూపించడం లేదు. లేదంటే 'లైగర్' ప్రేక్షకుల ముందుకు వచ్చి కూడా చాలా రోజులయ్యేది.

# 'నాట్యం' అంచనాలు పెంచే మరోటి..!

నాగ చైతన్యతో సుదీర్ఘ ప్రేమాయణం తర్వాత సమంత పెళ్లి పీటలు ఎక్కింది. పెళ్లి అయిన వెంటనే సమంత తన ట్విట్టర్ అకౌంట్ లో పేరులో అక్కినేని పదంను జత చేయడం జరిగింది. చాలా మంది పెళ్లి అయిన కూడా తమ పేరులో మార్చుకోలేదు. కాని సమంత మాత్రం తన పేరులో వెంటనే అక్కినేని పేరును జాయిన్ చేసి అందరి మనసులను దోచుకుంది. జంట అంటే ఇలా ఉండాలి అనేట్లుగా ఇద్దరు కూడా చాలా అన్యోన్యంగా ఉంటు అందరిని ఆకట్టుకున్నారు. పెళ్లి అయిన వెంటనే తన పేరులో అక్కినేని పేరును చేర్చుకుని అందరితో ప్రశంసలు అందుకున్న సమంత ఈమధ్య కాలంలో తన పేరు నుండి అక్కినేని పదంను తొలగించడంతో చర్చ



మొదలు అయ్యింది. కేవలం ఎస్ అనే అక్షరంతో మాత్రం ఆమె అకౌంట్ ఉంది. సమంత మరియు నాగ చైతన్యలు విడాకుల విషయం ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్విట్టర్ లో మళ్లీ మార్పు కనిపించింది. సమంత మళ్లీ తన అకౌంట్ పేరును మార్చింది. కేవలం ఎస్ అనే అక్షరం మాత్రమే ఉండగా ఇప్పుడు దాన్ని సమంత అంటూ మార్చింది. సమంతకు ముందు వెనుక ఏమీ లేవు. మొత్తానికి సమంత ఇంత స్పీడ్ గా పేరు మార్పులు కూడా చర్చనీయాంశం అయ్యింది. సమంత అకౌంట్ మార్పు విషయం కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగోతంది. సమంత ఇంత స్పీడ్ గా మారి పోతుందా అంటూ కొందరు అంటూ ఉంటే.. సమంత వెంటనే రివీల్ చేయకుండా చేసిన ప్రయత్నంను కొందరు అభినందిస్తున్నారు. నాగచైతన్యతో మొదటి నుండి చాలా ప్రేమతో ఉంటూ వచ్చింది. కలిసి ఉన్నన్ని రోజులు అతడికి ది బెస్ట్ ఇచ్చింది. అయితే ఇద్దరి మధ్య చాలా పెద్ద విషయంలోనే విభేదాలు వచ్చి ఉంటాయి. అందుకే చాలా చర్చించుకుని కలిసి ఉండలేము అనే నిర్ణయానికి వచ్చి ఈ నిర్ణయం తీసుకుని ఉంటారు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట జరిగిన ప్రచారాలన్నింటికి తెర వేస్తూ వీరు క్లారిటీ ఇవ్వడంతో ఇంకా చర్చ లేకుండా పోయింది. వారు కలిసి ఉన్న నాలుగు సంవత్సరాలు కూడా నాలుగు వందల ఏళ్లు గుర్తు అన్నట్లుగా లైఫ్ ని ఎంజాయ్ చేశారు. గోవా.. మాల్దీవ్.. ఇంకా ఎన్నో హాలీడేస్ కు వెళ్లారు. ఇద్దరు కూడా జీవితాన్ని ఆస్వాదించారు. ఇప్పుడు ఇద్దరు వేరు వేరుగా మళ్లీ కొత్త జీవితాలను ప్రారంభిస్తారని ఆశిద్దాం.

# వీరిలో ఎవరైనా ఆర్సీబీ కెప్టెన్ కావొచ్చు..?

2021 ఐపీఎల్ సీజన్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుంటానని ప్రకటించి అభిమానులును విరాట్ కోహ్లి నిరాశపరిచాడు. అయితే కోహ్లి బాధ్యతలను ఎవరు స్వీకరిస్తున్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. ఆర్సీబీకి కెప్టెన్సీ నియామకంపై పలు ఊహాగానాలు చెలరేగుతున్న క్రమంలో కోహ్లీ నుంచి నాయకత్వం స్వీకరించగలరని భావించే కొంత మంది ఆటగాళ్ల జాబితాను భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా వెల్లడించాడు. అతడి జాబితాలో మయాంక్ అగర్వాల్, కేఎల్ రాహుల్, రవి అశ్విన్ మరియు శ్రేయస్ అయ్యర్ ఉన్నారు. “ఒక వేళ శ్రేయస్ అయ్యర్ని ఢిల్లీ వదిలివేస్తుందా? అతడు కెప్టెన్ కావచ్చు. కేఎల్ రాహుల్ పంజాబ్లో కొనసాగుతారా? అతడిని వదులుకుంటే,



అతడే కావచ్చు. మయాంక్ అగర్వాల్ బయటకు వస్తే , అతడు కావచ్చు. రవిచంద్రన్ అశ్విన్ విడుదలైతే, అతను కావచ్చు అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్లో పేర్కొన్నాడు. కాగా ఈ ఏడాది జరగనున్న మెగా వేలం ముందు ఆర్సీబీ ఎబి డివిలియర్స్, కోహ్లీ, గ్లెన్ మాక్స్వెల్, యుజ్వేంద్ర చాహల్లను నిలుపుకుంటుందని కూడా అతడు అభిప్రాయపడ్డాడు. డేవిడ్ వార్నర్ మరొక అభ్యర్ధి అని పుకార్లు వస్తుందున.. తదుపరి కెప్టెన్ ఎవరు అవుతారో చూడటం చాలా ఆసక్తికరంగా ఉందని అతడు తెలిపాడు.

**టీ20ల్లో చరిత్ర సృష్టించిన బాబర్ ఆజమ్.. గేల్, కోహ్లి రికార్డులు బద్దలు**

టీ20ల్లో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్లో వేగంగా 7000 పరుగుల మైలురాయిని చేరుకున్న తొలి బ్యాటర్గా రికార్డు నెలకొల్పాడు. యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పేరిట ఉన్న ఈ రికార్డును బాబర్ ఆజమ్ తిరగరాశాడు. పొట్టి క్రికెట్లో గేల్ 192 ఇన్నింగ్స్లో 7000 పరుగుల మార్కును చేరుకోగా.. బాబర్ కేవలం 187 ఇన్నింగ్స్లోనే ఈ మైలురాయిని క్రాస్ చేశాడు. పాక్లో జరుగుతున్న నేషనల్ టీ20 కప్లో భాగంగా సదరన్ పంజాబ్ జట్టుతో జరిగిన మ్యాచ్లో సెంట్రల్ పంజాబ్ తరఫున 59 పరుగులు చేసిన బాబర్.. ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**